TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 80 | ఆదివారం 16-11-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## సాహస-స్వాభిమానాల ప్రతీకగా బిర్సా ముండా

**(న్యూఢిల్లీ, 15 నవంబర్ 2025)**

'ధర్తీ ఆబా'గా గిరిజన సమాజం ఆదరించే మహానాయకుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా గౌరవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సందర్భం సందర్భంగా రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ బిర్సా ముండా జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా అభివర్ణిస్తూ ఆయనకు ప్రగాఢ నివాళులు అర్పించారు. బిర్సా ముండా జీవితం కేవలం పోరాట గాథ మాత్రమే కాదు, ధైర్యం, స్వాభిమానం, గిరిజన సమాజ హక్కుల కోసం సాగిన అజేయ ఉద్యమానికి ప్రతీక అని రాజనాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆయన నాయకత్వం సమాజ కు దారితీసిందని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం భారత స్వాతంత్ర్య చరిత్రలో కీలకంగా నిలిచిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ రోజు 'జనజాతి గౌరవ దివస్'గా జరుపుకోవడం బిర్సా ముండాతో పాటు భారత గిరిజన సమాజం వారసత్వానికి ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తుందని మంత్రి అన్నారు. గిరిజనుల చరిత్ర, సంస్కృతి, పోరాటాల పట్ల దేశం వ్యక్తం చేసే కృతజ్ఞత ఇది అని పేర్కొన్నారు.

## బిర్సా ముండా జయంతి సందర్భంగా ప్రధాని మోదీ దేవమోగరా మాత దర్శనం

**(న్యూఢిల్లీ, 15 నవంబర్ 2025**




జనజాతి గౌరవ దినోత్సవం సందర్భంగా దేశమంతా వేడుకలు జరుగుతున్న వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేవమోగరా మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రోజు మహానాయకుడు బిర్సా ముండా 150వ జన్మ జయంతి కావడంతో దేశవ్యాప్తంగా సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. మోదీ, దేవమోగరా మాత ఆలయంలో దర్శనం తీసుకున్న తర్వాత దేశ ప్రజలందరి ఆరోగ్యం, సుభిక్షత, శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బిర్సా ముండా వీరత్వం, త్యాగం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలు దేశ సంస్కృతి, ఆచారాలు, గిరిజన సమాజ గౌరవాన్ని మరోసారి వెలుగులోకి తెచ్చాయని ప్రధాని అన్నారు. గిరిజన సమాజం భారత కౌముదీకి కీలక సాంస్కృతిక శక్తి అని గుర్తు చేశారు.

# 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు

- 613 ఎంవోయూలతో 16 లక్షలకు పైగా ఉద్యోగాలు!
- విశాఖ సదస్సుకు వెల్లువెత్తిన కంపెనీలు
- 3 రోజులుగా పారిశ్రామికవేత్తలతో సీఎం విస్తృత సమావేశాలు
- సదస్సును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం
- లోకేశ్, భరత్ సహా పలువురు మంత్రుల మోహరింపు
- కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతు.. కేంద్ర మంత్రి గోయల్ రాక
- జగన్ హయాంలో వెళ్లిపోయిన కంపెనీలూ తరలివచ్చాయి
- ఓవైపు ఎంవోయూల మార్పిడి.. ఆ వెంటనే ప్రోత్సాహక జీవోలు
- పరిశ్రమల్లో నమ్మకం పెంచిన 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'




**విశాఖపట్నం :** జగన్ హయాంలో 2019–24 మధ్య తిరోగమన విధా నాలతో పారిశ్రామికరంగం స్తంభిం చింది. కొత్త పరిశ్రమలు రాకపోగా.. ఉన్నవాటినీ తరిమివే శారు. ఇలాంటి తరుణంలో గత ఏడాది జరిగిన ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘనవి జయం సాధించింది. చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడ్డాక.. గత సర్కారు సృష్టించిన విధ్వంసాన్ని పారిశ్రామికవేత్తలు మరచిపోయి.. తిరిగి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పించేం దుకు చాలానే శ్రమించాల్సి వచ్చింది. చంద్రబాబు, మంత్రి లోకేశ్ దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లినప్పుడు.. రాష్ట్రంలో సుస్థిర పాలన ఉందని.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధా నం చేపడుతున్నామంటూ పెట్టుబడి దారుల్లో విశ్వాసాన్ని పాదుగొ ల్పేందుకే సమయమంతా వెచ్చించా ల్సి వచ్చింది. పెట్టుబడుల ను సాధించే లక్ష్యంతో సింగపూర్, అమెరికా తదితర దేశాల్లో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటూ రోడ్‌షోలు నిర్వహించారు. పెట్టుబడుల రక్షణకు తాము చేపడుతున్న చర్యలు, కల్పిస్తు న్న వసతులు, ఇస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను ముఖతా వివరించారు.



# స్థానిక ఎన్నికలకు ఎలా వెళదాం..

## రేపు క్యాబినెట్ భేటీ.. ఈ అంశంపై చర్చ

**హైదరాబాద్, నవంబరు 15:** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సోమవారం (17న) జరగనుంది. సచివాలయంలో సీఎం రేవంత్ అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కానుంది. ఈ భేటీలో చర్చించే ఎజెండాకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులను సీఎస్ కె.రామకృష్ణారావు ఆదేశించారు. క్యాబినెట్‌లో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించనున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో నవంబరులో జరగాల్సిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకు వెళ్లాలన్నదానిపై మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మంత్రుల అభిప్రాయాలు, న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని, స్థానికసంస్థల ఎన్నికలపై నిర్ణయం ప్రకటిస్తామని శుక్రవారం సీఎం రేవంత్ వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే.. రిజర్వేషన్ల పెంపు జోలికి వెళ్లకుండా పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను కేటాయిస్తూ ముందుకెళ్లడమే ప్రస్తుతం పార్టీ ముందున్న మార్గమని నిపుణులు చెబుతున్నారు. కాంగ్రెస్ పెద్దలు, ప్రభుత్వాధినేతలు కూడా ఇదే దిశగా యోచిస్తున్నట్లు సమాచారం. మిగతా 3లో...

# కాంగ్రెస్ రౌడీయిజాన్ని సహించం...

- గెలిచిన 24 గంటల్లోనే మా కార్యకర్తపై దాడి ..
- సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలి: కేటీఆర్
- దాడిలో గాయపడ్డ బీఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ
- ఎన్నికల్లో గెలుపోటములు సహజం.. ధైర్యంగా ఉండాలి
- మాగంటి సునీత కుటుంబసభ్యులతో కేటీఆర్
- రిగ్గింగ్ చేసి గెలిచారు: ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్



**హైదరాబాద్ నవంబరు 15:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెలువడి 24 గంటలు గడవక ముందే కాంగ్రెస్ పార్టీ రౌడీయిజానికి దిగి.. దిగజారుడు రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. శుక్రవారం రాత్రి రహ్మత్‌నగర్ డివిజన్‌కు చెందిన తమ కార్యకర్త రాకేశ్ క్రిస్టోఫర్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి గాయపరిచారని తెలిపారు. కాంగ్రెస్ గూండాయిజాన్ని సహించబోమని, తమ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. శనివారం ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీతతో కలిసి రాకేశ్ క్రిస్టోఫర్‌ను కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమ కార్యకర్తపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పదేళ్లు తాము ప్రభుత్వంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉందని, ఏనాడైనా తమ కార్యకర్తలు హద్దులు దాటి ప్రవర్తించారా? అని ప్రశ్నించారు. ఈ దాడికి కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఇలా కక్షపూరితంగా రౌడీయిజం చేస్తామంటే తెలంగాణ ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలు రిగ్గింగ్‌లు, గుండాగిరి, దొంగ ఓట్లు, పైసలు, చీరలు, కుక్కర్లు పంచినా తమ అభ్యర్థికి 75 వేల ఓట్లు వచ్చాయని, ఇది స్వల్ప సంఖ్యకాదని అన్నారు. ఈ నెల 18 జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహిస్తామన్నారు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరేస్తామన్నారు. కాగా.. దాడి ఘటనపై రాకేశ్ క్రిస్టోఫర్ ఫిర్యాదు మేరకు రాఖీ అనే యువకుడితోపాటు అతని అనుచరులపై కేసు నమోదు చేసినట్లు మధురానగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు సీఎం రేవంత్‌రెడ్డి పాలనకు ప్రజల ఆమోదం కాదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. బిహార్, రాయలసీమ, పాతబస్తీలో జరిగినట్లు జూబ్లీహిల్స్‌లోనూ రిగ్గింగ్ జరిగిందని ఆరోపించారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలవడం సర్వసాధారణమన్నారు. గతంలో కాంగ్రెస్ అనేక ఉప ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయిందని గుర్తు చేశారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పనిచేసి రూ.200 కోట్లు ఖర్చుపెట్టి ఎంఐఎంను బతిమిలాడి గెలిచారని విమర్శించారు. ఈ ఎన్నికలో ఓడిపోతే రేవంత్‌రెడ్డి సీఎం పదవి పోతుందని భయపడ్డారని ఎద్దేవా చేశారు. ప్రజలు నవీన్‌యాదవ్‌ను చూసి ఓటు వేశారే తప్ప.. రేవంత్‌ను చూసి కాదన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కు హరీశ్ మోసం

- కొందరు స్వతంత్రులు అడిగితే ఎవరికైనా సపోర్ట్ ఇవ్వండన్నారు
- ఉప ఎన్నికలో అనేక కుట్రలు
- టైం వచ్చినప్పుడు బయటపెడతా
- జగదీశ్, ప్రశాంత్, నిరంజన్‌రెడ్డిలకు వందల కోట్లు ఎలా వచ్చాయి?
- కేటీఆర్.. ట్విటర్ వదిలి వచ్చి ప్రజాక్షేత్రంలో పనిచేయ్: కవిత



**మెదక్, నవంబరు 15:** "జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ తరఫున ప్రచారం చేయాలని సుమారు 15 మంది ఇండిపెం డెంట్లు నన్ను సంప్రదించారు. నాకు, జూబ్లీహిల్స్ ఎన్నికకు సంబంధం లేదని చెప్పాను. తర్వాత వాళ్లు హరీశ్ రావు దగ్గరకు వెళ్లారు. మేం ఏ పార్టీ అభ్యర్థికి మద్దతివ్వాలని హరీశ్‌ను అడిగారు. ఆయన కూడా అదే జవాబు చెప్పారట. మీ ఇష్టం.. ఎవరికైనా మద్దతు ఇచ్చుకోండి అన్నారట. నేను బీఆర్ఎస్‌లో లేను కాబట్టి ఉప ఎన్నికకు దూరంగా ఉన్నాను. కానీ, హరీశ్ రావు ఆ పార్టీలో ఉంటూ పార్టీని మోసం చేశారు" అని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆయన వ్యాఖ్యల అంతరార్థం.. బీఆర్ఎస కు ఆయన మద్దతు ఇవ్వడం లేదనేనని చెప్పారు. మోసం చేయడం, బీఆర్ఎస్ ఓడిపోగానే పార్టీ ఓటమికి తాను కారణం కాదని తప్పించుకోవడం హరీశ్ నైజమని దుయ్యబట్టారు. ఆయన గురించి గట్టిగా మాట్లాడితేనే తనను బయటకు పంపారని చెప్పారు. పైగా తండ్రి మరణిం చడం వల్లనే ఎన్నికల ప్రచారంలో హరీశ్ పాల్గొనలేదని, లేకపోతే, ఆయన ఈల వేస్తే విజయం వచ్చిపడేదని ఆయన భజనపరులు ప్రచారం చేస్తున్నా రని విమర్శించారు. మిగతా 3లో...

## కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్‌పై బీజేపీ వేటు

**పట్నా, నవంబరు 15:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తిరుగుబాటు నేతలపై బీజేపీ దృష్టి సారించింది. ఎన్డీయే ప్రభుత్వంపై తరచూ విమర్శలు చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి రాజ్‌కుమార్(ఆర్‌కే) సింగ్‌ను పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఆయనకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం శనివారం సస్పెన్షన్ ఉత్తర్వులతో పాటు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆర్‌కే సింగ్‌తో పాటు ఎమ్మెల్సీ అశోక్‌కుమార్ అగర్వాల్, ఆయన భార్య కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్‌ను కూడా బీజేపీ సస్పెండ్ చేసింది. వీరు తమ కుమారుడు సౌరభ్ అగర్వాల్‌ను వికాసశీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) తరఫున కతిహార్ అసెంబ్లీ స్థానంలో బీజేపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం తార్‌కిషోర్ సింగ్‌పై పోటీకి నిలిపారు. కేంద్ర హెూంశాఖ కార్యదర్శిగా పనిచేసిన ఆర్‌కే సింగ్ 2014లో బీజేపీలో చేరి ఆరా లోక్‌సభ స్థానం నుంచి వరుసగా రెండు సార్లు ఎన్నికయ్యారు.

# కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ

- నాలుగున్నర గంటలపాటు సమాలోచనలు
- జూబ్లీహిల్స్ వైఫల్యంపై సుదీర్ఘంగా చర్చ - కవిత వ్యాఖ్యలతో జరుగుతున్న నష్టంపై కూడా!



**గజ్వేల్/మర్కుక్, నవంబరు 15:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని ఫాంహౌజ్‌లో శనివారం సాయంత్రం భేటీ అయిన కేటీఆర్.. పలు అంశాలపై కేసీఆర్‌తో చర్చించినట్లు తెలిసింది. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమికి కారణాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల కష్టాన్ని, అధికార కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాన్ని వివరించినట్లు సమాచారం. అలాగే, కవిత ఇటీవల పార్టీ నాయకులపై చేస్తున్న కామెంట్లపై సైతం చర్చించినట్లు తెలిసింది. ఆమె వ్యాఖ్యలతో పార్టీకి జరుగుతున్న నష్టంపై చర్చ సాగినట్లు సమాచారం. త్వరలోనే పార్టీకి పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. దాదాపు నాలుగున్నర గంటలపాటు కేసీఆర్, కేటీఆర్ భేటీ సాగినట్లు తెలిసింది. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపైనా ఆలోచన చేసినట్లు తెలిసింది.

## ఓడినా కేటీఆర్‌లో అహంకారం తగ్గలేదు

**హైదరాబాద్, నవంబరు 15**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వైఖరిపై కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఉప ఎన్నికలో చిత్తుగా ఓడిపోయినా కేటీఆర్‌లో అహంకారం ఇసుమంతైనా తగ్గలేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజమెత్తారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, ఫేక్ సర్వేల పేరుతో మైండ్ గేమ్‌లు ప్లే చేసినా జనం ఛీ కొట్టారని విమర్శించారు.

# హుస్నాబాద్‌లో అభివృద్ధి పనులు వేగవంతం...

- మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన - పశువైద్యశాలకు ఆధునీకరణకు ఆమోదం
- మత్స్యకారులతో సమావేశం ... సమస్యల వివరాలు సేకరణ - త్వరలో అత్యాధునిక మోడర్న్ ఫిష్ మార్కెట్ ఏర్పాటు





**హుస్నాబాద్, నవంబర్ 15**

హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన పర్యటనలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఫిషరీస్ కార్పొరేషన్ అధికారి మెట్టు సాయితో కలిసి పశు వైద్యశాలను పరిశీలించారు. హుస్నాబాద్ ప్రాంతంలో పశు సంపద అధికంగా ఉండటంతో, రైతులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరాన్ని మంత్రి ప్రస్తావించారు. పశు వైద్యశాలను ఆధునీకరించి అభివృద్ధి చేయాలని స్థానిక ప్రజలు కోరగా, వారి అభ్యర్థనను మంత్రి సానుకూలంగా స్వీకరించారు. పరిశీలన అనంతరం పశువైద్యశాలలో మౌలిక సదుపాయాలను అంచనా వేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, అవసరమైన పరికరాలు, సిబ్బంది, అత్యవసర సేవలను త్వరగా అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు సమయానుకూలంగా సేవలు అందడంలో ఈ ఆధునీకరణ పెద్ద పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు. తరువాత స్థానిక ఫిష్ మార్కెట్‌ను మంత్రి పరిశీలించారు. మత్స్యకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి వ్యాపార లావాదేవీలు, ప్రస్తుత సదుపాయాలు, మార్కెట్‌లో ఉన్న సమస్యలను ఆరా తీశారు. నిల్వ సదుపాయాలు, పరిశుభ్రత, ధరల నియంత్రణ వంటి అంశాలపై మత్స్యకారుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. హుస్నాబాద్ పట్టణంలో త్వరలోనే అత్యాధునిక మోడర్న్ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఆధునిక సదుపాయాలతో కూడిన ఈ మార్కెట్ ఏర్పాటైతే మత్స్యకారుల ఆదాయం పెరగడంతో పాటు ప్రజలకు మెరుగైన నాణ్యత గల చేపలు అందుబాటులో ఉంటాయని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

# సుద్దకుంట చెరువు వద్ద అపోహలకు ముగింపు

- హైడ్రా కమిషనర్ రంగా నాథ్ భరోసాతో ప్రజల్లో ఊరట - ఎఫ్‌టీఎల్ పేరుతో భయపెట్టిన అధికారులపై చర్యలకు సూచన
- చెరువు హద్దులు మార్చి ఇళ్లపై మార్కింగ్ వేయడంపై కమిషనర్ ఆగ్రహం
- 30 ఏళ్లుగా నివసిస్తున్న ప్రజల ఇళ్లకు ఏ ప్రమాదమూ లేదని స్పష్టం



బోడుప్పల్, నవంబర్ 15

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని బోడుప్పల్ సుద్దకుంట చెరువు ప్రాంతంలో ఎఫ్‌టీఎల్ పేరుతో నెలలుగా ప్రజల్లో భయాందోళనలు సృష్టించిన సమస్యపై హైడ్రా కమిషనర్ ఏవి రంగానాథ్ ప్రత్యక్షంగా స్పందించారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు శనివారం సుద్దకుంట ప్రాంతాన్ని కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గంటపాటు కొనసాగిన పర్యటనలో నివాసితుల నుంచి సమస్యలపై వివరాలు విని, అధికారులు ఎఫ్‌టీఎల్ పేరుతో సృష్టించిన గందరగోళాన్ని పూర్తిగా నివృత్తి చేశారు. హైడ్రా అంటే భరోసా, హైడ్రా పేరుతో ప్రజలను భయపెట్టే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన ప్రకటించడంతో స్థానికులకు భారీ ఊరట లభించింది. ఇళ్లపై అక్రమంగా ఎఫ్‌టీఎల్ మార్కింగ్ వేసిన హెచ్‌ఎండీఏ మరియు మున్సిపల్ అధికారుల వ్యవహారంపై కమిషనర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 2014లో చెరువుకు జారీ చేసిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రకారం చెరువు 3.16 ఎకరాల మేరకు మాత్రమే ఉందని స్పష్టంగా ఉన్నప్పటికీ, అధికారులు అన్యాయంగా హద్దులు మార్చి 30 ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లలో చెరువు ఎఫ్‌టీఎల్ ఉన్నట్లు చూపించడం తగదని కమిషనర్ పేర్కొన్నారు. రోడ్డు వరకు ఎఫ్‌టీఎల్ చూపించి ప్రజల్లో భయభ్రాంతులు కలిగించడం బాధ్యతారాహిత్య చర్యగా వ్యాఖ్యానించారు. ఈ తీరుకు బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలకు సిఫార్సు చేస్తామని హామీ ఇచ్చారు. స్థానికులు కమిషనర్ ముందు తమ బాధలను వ్యక్తం చేస్తూ, సంవత్సరాలుగా నిర్మాణ అనుమతులతో ఉన్న ఇళ్లను అకస్మాత్తుగా ఎఫ్‌టీఎల్ పేరుతో భవిష్యత్తు అనిశ్చితిలోకి నెట్టారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లపై నంబర్లు వేసి, ఇనుప కడ్డీలు పాతి వదిలిపెట్టడంతో ప్రజలు నెలల తరబడి భయాందోళనలో ఉన్నారని తెలిపారు. ఎన్నో అధికారులను కలిసినా సరైన సమాధానం లేక చివరకు హైడ్రా వద్దకు వచ్చామని నివాసితులు వెల్లడించారు. ఈ ఫిర్యాదులన్నింటిని శ్రద్ధగా విన్న కమిషనర్, ప్రజలకు ఎలాంటి నష్టం జరగనీయమని స్పష్టం చేసి, చెరువు అసలు హద్దులు మార్చే ప్రసక్తే లేదని హామీ ఇచ్చారు. సుద్దకుంట చెరువు వివాదంపై కమిషనర్ ఏవి రంగానాథ్ స్వయంగా పరిశీలన జరపడం, ప్రజలకు పూర్తి భద్రతా భరోసా ఇవ్వడం స్థానికులకు ఘన విజయం లాంటిదే. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఆధారంగానే ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేయడంతో సమస్యకు స్పష్టమైన పరిష్కారం దొరికింది. ఇళ్లపై వేసిన మార్కింగులు వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించగా, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చెరువుల కబ్జాదారులపై మాత్రం కఠిన చర్యలు ఉంటాయని, కానీ సంవత్సరాలుగా నివసిస్తున్న కుటుంబాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టబోమని హైడ్రా అధికారులు హామీ ఇవ్వడంతో ప్రాంతంలో నెలలుగా కొనసాగుతున్న భయాందోళనలకు ముగింపు లభించింది.

# సజ్జనార్ పేరుతో ఫేక్ అకౌంట్ మోసం

- ఐపీఎస్ అధికారి పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించిన మోసగాళ్లు
- ఆపదలో ఉన్నానంటూ పంపిన మెసేజ్‌లను నమ్మి డబ్బు పంపిన స్నేహితుడు
- ఇలాంటి స్కామ్‌లను నమ్మవద్దని, వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని సజ్జనార్ సూచన



**(హైదరాబాద్, నవంబర్ 15)**

సైబర్ నేరగాళ్లు ఇప్పుడు సామాన్యులనే కాదు, ఉన్నతాధికారులను కూడా లక్ష్యంగా చేసుకుంటున్నారు. హైదరాబాద్ సీపీ, సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్ పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించి, ఆయన స్నేహితుల్ని మోసం చేసిన ఘటన వెలుగుచూసింది. సజ్జనార్ పేరుతో పంపిన సందేశాలను నమ్మిన ఆయన స్నేహితుడు సైబర్ మోసగాళ్లకు రూ.20,000 పంపించడంతో ఈ విషయం మరింత సంచలనంగా మారింది. ఈ మోసంపై సజ్జనార్ స్వయంగా సోషల్ మీడియాలో హెచ్చరిక జారీ చేశారు. సజ్జనార్ వివరాల ప్రకారం, తన పేరుతో నకిలీ ఖాతాను తమ స్నేహితులకు ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పంపేందుకు మోసగాళ్లు ఉపయోగించారు. “అత్యవసరం ఉంది%ౌ% ఆపదలో ఉన్నాను%ౌ% వెంటనే డబ్బు పంపండి” అంటూ పంపిన సందేశాలు చూసి ఒక స్నేహితుడు నిజమేనని భావించి డబ్బు పంపాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన అధికారిక ఖాతా తప్ప మిగతా అన్ని ఖాతాలు నకిలీవేనని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనతో సైబర్ సెక్యూరిటీ ప్రమాదం ఎంత తీవ్రమైందో మరోసారి బయటపడింది. ఈ నేపథ్యంలో సజ్జనార్ ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. ప్రముఖుల పేర్లతో వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దని, సందేశాలు వచ్చినా డబ్బులు పంపకూడదని హెచ్చరించారు. ఆ వ్యక్తితో నేరుగా ఫోన్‌లో మాట్లాడి నిర్ధారించుకోవడం తప్పనిసరి అని సూచించారు. అలాగే అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, తెలియని ఖాతాల నుంచి వచ్చే వ్యక్తిగత సమాచార అభ్యర్థనలను వెంటనే బ్లాక్ చేయాలని, 1930 సైబర్‌హెల్ప్‌లైన్‌కు లేదా అధికారిక వెబ్‌సైట్‌కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మోసంపై ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసులు చర్యల్లోకి దిగారు. నకిలీ ఖాతాలను ట్రేస్ చేసి మెటా సహకారంతో తొలగించే ప్రక్రియలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, సామాన్యులు అని తేడా లేకుండా సైబర్ నేరగాళ్లు అవకాశాలను వెతుకుతున్నందున, సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తత అత్యంత కీలకం అని పోలీసులు సూచిస్తున్నారు. వేగంగా పెరుగుతున్న ఈ మోసాల నేపథ్యంలో ప్రజలు ప్రతి డిజిటల్ కమ్యూనికేషన్‌ను జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం మరింతగా పెరిగింది.

# ఇంటర్ విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి

- శివరాంపల్లి గ్రామంలో విషాదఛాయలు
- పరీక్ష రాసి ఇంటికి చేరుకున్న విద్యార్థిని
- కుటుంబ సభ్యులతో రాత్రంతా సంతోషంగా గడిపిన తరువాత ఉదయం దుర్ఘటన
- పోలీసుల కేసు నమోదు, మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభం

**కరీంనగర్, నవంబర్ 15**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల పరిధిలోని శివరాంపల్లిలో శనివారం ఉదయం ఇంటర్ విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఇంటర్ చదువుతున్న ఈ యువ విద్యార్థిని ఆకస్మిక మరణం స్థానికులను, బంధువులను షాక్‌కు గురి చేసింది. కుటుంబ సభ్యులు ఈ ఘటనను నమ్మలేకపోతుండగా, గ్రామంలో దుఃఖ వాతావరణం నెలకొంది. మృతురాలు రెడ్డి అర్చన (17) సోమారం మోడల్ స్కూల్‌లో ఇంటర్ చదువుతోంది. శుక్రవారం పరీక్ష రాసి సాయంత్రం ఇంటికి చేరుకున్న అర్చన, అప్పటి వరకు ఎటువంటి అస్వస్థత లేకుండా కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపిందని తల్లిదండ్రులు తెలిపారు. రాత్రంతా కుటుంబంతో సర్వసాధారణంగా ఉన్న అర్చన, శనివారం ఉదయం మాత్రం స్పందించకపోవడంతో కుటుంబ సభ్యులు బయటకు పిలిచి చూడగా ఆమె మృతి చెందినట్లు గుర్తించారు. ఈ ఘటనపై అర్చన తల్లిదండ్రులు రెడ్డి రాజు, లావణ్య పోలీసులు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న శివరాంపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం కోసం పంపించారు. అర్చన మరణం ఏ కారణాలతో జరిగిందన్నది ఇంకా స్పష్టంగా తెలియకపోవడంతో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. యువతి మృతి కారణంగా కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతుండగా, గ్రామంలోని పాఠశాల సిబ్బంది, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అర్చన చదువులో చురుకుగా ఉండేదని, మంచి భవిష్యత్తు కోసం కృషి చేసేదని ఉపాధ్యాయులు స్మరించారు. పోస్ట్‌మార్టం నివేదిక రాగానే స్పష్టత వస్తుందని పోలీసుల సమాచారం. ఈ ఘటనతో శివరాంపల్లి గ్రామంలో శోకసంద్రం అలుముకుంది.

# ఈషా సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

- 25 మీటర్ల ర్యాపిడ్ పిస్టల్ విభాగంలో హైదరాబాద్ కూతురి అద్భుత ప్రతిభ
- ఈషా సింగ్ పట్టుదల దేశ యువ క్రీడాకారులకు స్ఫూర్తి
- భవిష్యత్తులో మరింత గొప్ప విజయాలు సాధించాలని సీఎం ఆకాంక్ష

**హైదరాబాద్, 15 నవంబర్ 2025**



కైరోలో నిర్వహించిన ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత తరఫున పోటీపడిన హైదరాబాద్‌కు చెందిన షూటర్ ఈషా సింగ్ అద్భుత ప్రదర్శన చేసి కాంస్య పతకం సాధించారు. ఆమె విజయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. మహిళల 25 మీటర్ల ర్యాపిడ్ పిస్టల్ విభాగంలో ఈషా సింగ్ చూపిన ప్రతిభ ప్రశంసనీయమని సీఎం పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమైన ఈ విజయం ఆమె కఠిన సాధన, అచంచలమైన పట్టుదల ఫలితమని అన్నారు. షూటింగ్ రంగంలో ఈషా చూపుతున్న క్రమశిక్షణ, నిబద్ధత అనేకమంది యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయిలో తెలంగాణ, దేశం గర్వించేవిధంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈషా సింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారంతో ఉంటుందని, ఆమె భవిష్యత్ క్రీడా ప్రయాణం కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహం అందజేస్తామని అధికార వర్గాలు తెలియజేశాయి.

# కరీంనగర్‌లో ఆర్టీసీ బస్సు-లారీ ఢీ

- 12 మందికి తీవ్ర గాయాలు
- నిజామాబాద్ నుంచి వరంగల్ వెళ్తున్న బస్సు సదాశివపల్లిలో ప్రమాదం
- మొత్తం 60 మంది ప్రయాణికులుబీ గాయపడిన 12 మందిని ఆస్పత్రికి తరలింపు
- అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు నిర్ధారణ

**(కరీంనగర్, నవంబర్ 15)**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల పరిధిలో శనివారం ఉదయం పెద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నిజామాబాద్ నుంచి వరంగల్ వైపు ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు సదాశివపల్లి వద్ద ముందుకొచ్చిన లారీని ఢీకొట్టడంతో ప్రయాణికులు తీవ్ర కలకలం చెందారు. ఢీ కొట్టిన శబ్దంతో స్థానికులు పరుగులు తీసి పరిస్థితిని తెలుసుకునేలోపు బస్సులో పలువరు గాయాలతో కేకలు వేస్తూ కనిపించారు. ఆర్టీసీ బస్సులో మొత్తం 60 మంది ఉండగా, వారిలో 12 మందికి తీవ్ర గాయాలు కావడంతో సంఘటన ఆందోళన కలిగించింది. ప్రమాదం జరిగే సమయంలో బస్సులో ప్రయాణిస్తున్న వారు క్షణాల్లో ఏం జరిగినదీ గ్రహించలేకపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఢీకొట్టిన ప్రభావం వల్ల బస్సు ముందు భాగం దెబ్బతినడంతో పలువురు సీట్ల నుంచి పడిపోయారు. గాయపడిన ప్రయాణికులు తీవ్ర నొప్పితో విలవిలలాడుతుండగా, స్థానికులు వెంటనే పోలీసులకు మరియు 108 అంబులెన్స్ సేవలకు సమాచారం అందించారు. ప్రమాద తీవ్రత స్థానిక రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగించింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన 12 మందిని కరీంనగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందుతున్న ప్రయాణికులలో కొందరి పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. బస్సులో ప్రయాణించిన ఇతరులు చిన్నపాటి గాయాలతో బయటపడినట్లు సమాచారం. ప్రమాద సమయంలో డ్రైవర్ అతివేగంగా బస్సును నడిపినట్లు ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు. బస్సు మరియు లారీని స్వాధీనం చేసుకుని, ప్రమాదానికి కారణమైన అంశాలపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కు హరీశ్ మోసం

**కొందరు స్వతంత్రులు అడిగితే ఎవరికైనా సపోర్ట్ ఇవ్వండన్నారు**

**ఉప ఎన్నికలో అనేక కుట్రలు**

**టైం వచ్చినప్పుడు బయటపెడతా**

**జగదీశ్, ప్రశాంత్, నిరంజన్‌రెడ్డిలకు వందల కోట్లు ఎలా వచ్చాయి?**

**కేటీఆర్.. ట్విటర్ వదిలి వచ్చి ప్రజాక్షేత్రంలో పనిచేయ్: కవిత**



**మెదక్, నవంబరు 15:** "జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ తరఫున ప్రచారం చేయాలని సుమారు 15 మంది ఇండిపెండెంట్లు నన్ను సంప్రదించారు. నాకు, జూబ్లీహిల్స్ ఎన్నికకు సంబంధం లేదని చెప్పాను. తర్వాత వాళ్లు హరీశ్ రావు దగ్గరకు వెళ్లారు. మేం ఏ పార్టీ అభ్యర్థికి మద్దతివ్వాలని హరీశ్‌ను అడిగారు. ఆయన కూడా అదే జవాబు చెప్పారట. మీ ఇష్టం.. ఎవరికైనా మద్దతు ఇచ్చుకోండి అన్నారట. నేను బీఆర్ఎస్‌లో లేను కాబట్టి ఉప ఎన్నికకు దూరంగా ఉన్నాను. కానీ, హరీశ్ రావు ఆ పార్టీలో ఉంటూ పార్టీని మోసం చేశారు" అని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆయన వ్యాఖ్యల అంతరార్థం.. బీఆర్ఎసకు ఆయన మద్దతు ఇవ్వడం లేదనేనని చెప్పారు. మోసం చేయడం, బీఆర్ఎస్ ఓడిపోగానే పార్టీ ఓటమికి తాను కారణం కాదని తప్పించుకోవడం హరీశ్ నైజమని దుయ్యబట్టారు. ఆయన గురించి గట్టిగా మాట్లాడితేనే తనను బయటకు పంపారని చెప్పారు. పైగా తండ్రి మరణించడం వల్లనే ఎన్నికల ప్రచారంలో హరీశ్ పాల్గొనలేదని, లేకపోతే, ఆయన ఈల వేస్తే విజయం వచ్చిపడేదని ఆయన భజనపరులు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇంటిదొంగను ఈశ్వరుడైనా పట్టలేడుకదా అని వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికలో అనేక కుట్రలు జరిగాయని, సమయం వచ్చినప్పుడు వాటిని బయటపెడతానని చెప్పారు. రెండు రోజులుగా మెదక్ జిల్లాలో జాగృతి జనం బాట నిర్వహించిన కవిత శనివారం చిన్న శంకరంపేటలో మాజీ సీఎం కేసీఆర్ ప్రారంభించిన మొట్టమొదటి అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించారు. హవేలీ ఘనపూర్ మండలం ధూప్‌సింగ్, కూచన్‌పల్లిలో రైతులతో మాట్లాడారు. పోలంపల్లిలోని కేవల్ కిషన్ సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం మెదక్‌లో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రవ్యతిరేకత ఉన్నా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిపై అంత భారీ మెజారిటీ రావడానికి కారణం బీఆర్ఎస్ నేతలు కేవలం సోషల్ మీడియాకు పరిమితం కావడమేనని అన్నారు. కేటీఆర్ ట్విటర్ వీడి బయటకొచ్చి ప్రజాక్షేత్రంలో పని చేయాలని సూచించారు. పార్టీకి తాము కృష్ణార్జునులమని బిల్డ్‌పలు ఇస్తూ ఒకరి జబ్బ ఒకరు చరుచుకుంటున్నారని, అంతే తప్ప క్షేత్రస్థాయిలో పని చేయడం లేదని కేటీఆర్, హరీశ్‌రావులను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఉపఎన్నికల ఫలితాల తర్వాత వేలాదిమంది బీఆర్ఎస్ శ్రేణులు తమను సంప్రదిస్తున్నారని, జాగృతిలో చేరి పని చేస్తామని ఫోన్లు చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారని, కానీ, క్యాడర్‌ను పెంపొందించుకునే ఉద్దేశంవారికి లేదని ఆరోపించారు. చిన్న చింతకుంటలో మాజీ మంత్రి గంగుల కమలాకర్‌కు 15 ఎకరాల భూమి ఉందని, కేసీఆర్‌కు ఈ విషయాలు ఏవీ తెలియవని అన్నారు. కేసీఆర్ కళ్లకు గంతలు కట్టి పార్టీ ద్వారా సంపాదించుకున్నవారు ఎందరో ఉన్నారన్నారు. జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి.. వీళ్లకు ఇప్పుడు వందల కోట్లు ఎలా వచ్చాయని, వీళ్ల ఆస్తులు ఎన్ని పెరిగాయని ప్రశ్నించారు. ఇక తన ఆస్తుల వివరాలకొస్తే 2014కు పూర్వం ఉన్న ఆస్తిపాస్తులే ఇప్పుడున్నాయని, అయినా, ఈడీ, సీబీఐ 3 నెలలపాటు వేధించాయని తెలిపారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి గతంలో బీఆర్ఎస్ టికెట్ ఇవ్వలేదని, దాంతో, ఆమె కేసీఆర్‌పై దోసిళ్లతో దుమ్మెత్తి పోసి పార్టీని వీడిపోయిందని, అప్పట్లో హరీశ్ కూడా పార్టీ అభ్యర్థికి సపోర్ట్ చేయకపోవడంతో మరో పార్టీకి విజయం సాధ్యమైందన్నారు. కేసీఆర్ దీక్ష విజయవంతమైన తర్వాత మళ్లీ ఆమె పార్టీలోకి వచ్చిందని చెప్పారు. కేసీఆర్‌మీద దుమ్మెత్తి పోసిన పద్మా దేవేందర్‌రెడ్డికి హరీశ్ రావు ఎలా సపోర్ట్ చేస్తారని ప్రశ్నించారు.

## కాంగ్రెస్ రౌడీయిజాన్ని సహించం

**హైదరాబాద్ నవంబరు 15:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెలువడి 24 గంటలు గడవక ముందే కాంగ్రెస్ పార్టీ రౌడీయిజానికి దిగి.. దిగజారుడు రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. శుక్రవారం రాత్రి రహ్మత్‌నగర్ డివిజన్‌కు చెందిన తమ కార్యకర్త రాకేశ్ క్రిస్టోఫర్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి గాయపరిచారని తెలిపారు. కాంగ్రెస్ గూండాయిజాన్ని సహించబోమని, తమ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. శనివారం ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీతతో కలిసి రాకేశ్ క్రిస్టోఫర్‌ను కేటీఆర్ పరామర్శించారు.

# స్థానిక ఎన్నికలకు ఎలా వెళదాం

## రేపు క్యాబినెట్ భేటీ.. ఈ అంశంపై చర్చ

**పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లిచ్చే యోచన**

**ప్రజా పాలన విజయోత్సవాల ప్రణాళిక ఖరారు**

**8, 9 తేదీల్లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'**

**హాజరు కానున్న సీఎం, 3వేల మంది ప్రతినిధులు**

**గిగ్ వర్కర్ల ముసాయిదాపైనా క్యాబినెట్‌లో చర్చ!**

**ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లండి**

**స్థానిక సంస్థల్లోనూ విజయబావుటా ఎగరేయండి**

**జీహెచ్ఎంసీ, మున్సిపల్ ఎన్నికలపై శ్రద్ధ పెట్టండి**

**జూబ్లీహిల్స్‌లో ఘన విజయంపై రేవంత్, మహేశ్, భట్టి, నవీన్‌లకు ఖర్గే, రాహుల్ అభినందనలు**


**జూబ్లీహిల్స్ తీర్పు మా పాలనకు రెఫరెండం**

**డిపాజిట్ రాని కిషన్‌రెడ్డి మాట్లాడ్డం హాస్యాస్పదం**

**నేను మంత్రివర్గంలోకి వెళుతున్నాననే వార్తల్లో వాస్తవం లేదు: టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్**

**సీఎం రేవంత్‌తో విన్ గ్రూప్ సీఈవో భేటీ**

**భారత్ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులకు ఆసక్తి**



**హైదరాబాద్, నవంబరు 15:** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సోమవారం (17న) జరగనుంది. సచివాలయంలో సీఎం రేవంత్ అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కానుంది. ఈ భేటీలో చర్చించే ఎజెండాకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులను సీఎస్ కె.రామకృష్ణారావు ఆదేశించారు. క్యాబినెట్‌లో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించనున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో నవంబరులో జరగాల్సిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకు వెళ్లాలన్నదానిపై మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మంత్రుల అభిప్రాయాలు, న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని, స్థానికసంస్థల ఎన్నికలపై నిర్ణయం ప్రకటిస్తామని శుక్రవారం సీఎం రేవంత్ వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే.. రిజర్వేషన్ల పెంపు జోలికి వెళ్లకుండా పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను కేటాయిస్తూ ముందుకెళ్లడమే ప్రస్తుతం పార్టీ ముందున్న మార్గమని నిపుణులు చెబుతున్నారు. కాంగ్రెస్ పెద్దలు, ప్రభుత్వాధినేతలు కూడా ఇదే దిశగా యోచిస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ జారీ చేసిన జీవో (9)ను ప్రభుత్వం నిలుపుదల చేయక తప్పదని అంటున్నారు. దీంతో ప్రస్తుతం స్థానిక సంస్థల్లో బీసీలకు అమలవుతున్న రిజర్వేషన్ల కోటానే వర్తింపజేసే అవకాశాలున్నాయి. దీనిపై క్యాబినెట్ నుంచి ఏదైనా నిర్ణయం వెలువడుతుందని భావిస్తున్నారు.

**ప్రజా పాలన విజయోత్సవాలు..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఈ డిసెంబరు 7 నాటికి రెండేళ్లు పూర్తి కానుంది. దీంతో డిసెంబరు మొదటి వారంలో ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించనుంది. అందుకే ఈ ఉత్సవాల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూలు విడుదల చేయాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ప్రభుత్వం కోరనుందని చెబుతున్నారు. ఉత్సవాల సందర్భంలో షెడ్యూలు వెలువడితే ప్రజలు, పార్టీ గ్రామీణ క్యాడర్ మొత్తం ఎన్నికల్లో తలమునకలవుతారని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దృష్ట్యా ఎన్నికల ప్రక్రియ డిసెంబరులో ప్రారంభమవుతుందని తెలుస్తోంది. మరోవైపు ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం డిసెంబరు 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'ను నిర్వహించనుంది. దీనికి దేశ విదేశాల నుంచి 3వేల మంది ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హాజరు కానున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. 9న 'తెలంగాణ రైజింగ్ - 2047' డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తారు.

**రాష్ట్ర భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్..**

డిసెంబరు 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవిష్యత్తుకు ఒక రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించనున్నారు. రెండు రోజుల సదస్సులో తెలంగాణ రైజింగ్-2027 డాక్యుమెంట్ గురించి ప్రతినిధులకు వివరించనున్నారు. ఈ సందర్భంగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకునే అవకాశముంది. ఈ ప్రజా పాలన వియోజత్సవాల ప్రణాళిక ఖరారు, సదస్సు నిర్వహణ, విదేశీ ప్రతినిధులకు సౌకర్యాలు, భద్రత, ఏర్పాట్లపై క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పూర్తికావడంతో ఈ నెల 14తో ఎన్నికల కోడ్ ముగిసింది. దీంతో ఇన్ని రోజులపాటు పెండింగ్‌లో ఉన్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నాయి. గిగ్ వర్కర్ల ముసాయిదాపైనా క్యాబినెట్ చర్చిస్తుందని సమాచారం.

# అమెరికాలో అర్చకత్వం అద్భుతః

**- పూజారులకు మాంచి డిమాండ్ - ఐటీ ఉద్యోగులకు మించి రాబడి! - నిష్ఠగా వ్యవహరించేవారికి పెద్దపీట**

**- రకరకాల వీసాలపై వచ్చి అర్చకత్వం - చదువు కోసం వచ్చి ఓపీటీలో ఉన్న**

**- కొందరు విద్యార్థులదీ అదే బాట - సొంతంగా గుళ్లు నిర్మిస్తున్న వైనం**



అమెరికా అనగానే ఠక్కున గుర్తొచ్చేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. హెచ్1-బీ వీసాలే!! కానీ.. ఇప్పుడు అర్చకత్వం ఆ రంగంతో పోటీ పడుతోంది! ఐటీ రంగంలో ఉన్నంత అస్థిరత్వం.. అర్చకత్వానికి లేదు. మంచి విద్వత్తు, సుస్వరంతో మంత్రం చెప్పగలిగే సామర్థ్యం, నిష్ఠగా వ్యవహరించే అర్చకులకు అగ్రరాజ్యంలో మాంచి గిరాకీ ఉందిప్పుడు. ఒక నివేదిక ప్రకారం.. అమెరికాలో వెయ్యికి పైగా హిందూ ఆలయాలున్నాయి. 1890లో షికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనానికి హాజరైన స్వామి వివేకానంద.. న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కోల్లో వేదాంత సమాజాలను స్థాపించారు. ఆ వేదాంత సమాజాలు 1905లో శాన్‌ఫ్రాన్సిస్కోలో తొలి హిందూ దేవాలయాన్ని నిర్మించాయి. ఆ గుడిని 'ఓల్డ్ టెంపుల్'గా వ్యవహరిస్తారు. ఆ తర్వాత అమెరికావ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో, పలు నగరాల్లో పలు ఆలయాలను నిర్మించారు. వాటిలో భారతదేశానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు లేదా పీఠాలకు చెందినవి కొన్ని, ప్రవాసులు కలిసికట్టుగా నిర్మించుకున్నవి కొన్ని ఉండగా.. అమెరికాకు అర్చకత్వం చేయడానికి వచ్చి, కొన్నాళ్ల తర్వాత అర్చకులే సొంతంగా నిర్మించిన గుడులూ కొన్ని ఉన్నాయి. ఒక్క శాన్‌హోజే డౌన్‌టౌన్‌కి 40 కిలోమీటర్ల పరిధిలోనే 200 దాకా దేవాలయాలు ఉన్నాయంటే.. పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ ఆలయాల్లో అర్చకులుగా నియమించడానికి.. భారత్‌లోని ప్రముఖ పీఠాలు/మఠాలు/గురుకులాల్లో శిక్షణ పొందిన, వేద పాఠశాలల్లో వేదాధ్యయనం చేసినవారికి పెద్దపీట వేస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి హెచ్-1బీ వీసాలాగానే.. అమెరికాలో అర్చకత్వం చేయాలంటే ఆర్-1 వీసా కావాలి. ఆలయాల నిర్వాహకులు ఆర్-1 వీసాపై అర్చకులను తీసుకొచ్చి.. వారికి జీతభత్యాలు ఇవ్వడంతోపాటు, వసతి, బీమా వంటి సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఇలా వచ్చిన వారికి ప్రారంభ దశలో డిమాండ్ కొంత తక్కువగా ఉంటుంది. కానీ ఆలయాలలో నిలదొక్కుకుని భక్తులతో పరిచయాలు, సంబంధాలు పెంచుకోవడం మొదలుపెట్టాక వారికి డిమాండ్ పెరుగుతుంది. కొన్నేళ్లపాటు అలా చేశాక గ్రీన్‌కార్డు వచ్చిన అర్చకులు.. భక్తుల విరాళాలు, సహకారంతో సొంతంగా ఆలయాలను నిర్మిస్తున్నారు. తద్వారా.. గుడిలో వచ్చే జీతభత్యాల కన్నా ఎన్నో రెట్లు ఎక్కువగా సంపాదిస్తున్నారు. మతపరమైన సంస్థలకు అమెరికా ఆదాయపన్ను శాఖ వంద శాతం పన్ను మినహాయింపు ఇవ్వడం వారికి బాగా కలిసొస్తోంది.

**షరతులు వర్తిస్తాయి..**

అమెరికాలో అర్చకత్వం చేసేవారికి మంచి సంపాదన ఉంటుందన్న మాట నిజమేగానీ.. అది అందరికీ కాదు. గుడిలోగానీ.. తమ ఇంట్లోగానీ.. పూజలు చేసే పురోహితులు నిష్ఠగా ఉండాలని భక్తులు కోరుకుంటున్నారు. సూర్యోదయానికి ముందే లేచి, సంధ్యావందనం చేసుకుని, నిత్యనైమిత్తికాలను తూచా తప్పకుండా అనుసరించేవారికి, వేద విద్య/స్మార్త విద్యను బాగా అభ్యసించి.. ఆచారాలను, సంప్రదాయాలను నిష్ఠగా పాటించేవారికే డిమాండ్ ఎక్కువ. గుట్కా, పాన్‌మసాలా వంటి చెడు అలవాట్లు ఉన్నవారికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వట్లేదు. ఎవరూ దొరకని పక్షంలో చివ్వరి ప్రత్యామ్నాయంగా మాత్రమే.. తప్పనిసరి పరిస్థితుల్లో.. వారిని పరిగణనలోకి తీసుకుంటున్నారు. గుళ్లో అర్చకత్వంతో పాటు.. వాహన పూజలు, గృహ ప్రవేశం, అన్నప్రాసన, పుట్టినరోజున జరిపించే ఆయుష్షు హెూవుమాలు, సత్యనారాయణ వ్రతం, యజ్ఞాలు, శాంతిపూజలు, దోష నివారణ పూజలు.. ఇలా రకరకాల కార్యక్రమాలు చేయించడానికి భక్తులు అర్చకులను పిలుస్తూనే ఉంటారు. జీతభత్యాలతోపాటు.. ఏడాది పొడుగునా జరిగే ఇలాంటి కార్యక్రమాల ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుంది.

# సచివాలయంలో “అరణ్యకము” పుస్తక ఆవిష్కరణ

- ప్రకృతి పరిరక్షణపై పిలుపునిచ్చిన మంత్రి కొండ సురేఖ
- అడవుల విశిష్టతను ప్రతిబింబించే రచనకు మంత్రి సురేఖ ప్రశంసలు
- పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతగా పాల్గొనాలని పిలుపు
- రచయిత కృష్ణరావు నిబద్ధతను మంత్రి అభినందన



(హైదరాబాద్, నవంబర్ 15)
తెలంగాణ సచివాలయంలో అడవుల ప్రాధాన్యతను, పర్యావరణ పరిరక్షణను ప్రతిబింబించే “అరణ్యకము” పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండ సురేఖ స్పందించారు. ప్రకృతిని సంరక్షించడం ప్రభుత్వం మాత్రమే కాక, ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. అడవులు మన జీవావరణానికి పునాది అని, వాటిని కాపాడడం భవిష్యత్ తరాల కోసం కీలకమని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పలు అధికారులు, రచయితలు, పర్యావరణ అభిమానులు పాల్గొన్నారు. పుస్తక రచయిత శ్రీ కృష్ణరావు రచించిన “అరణ్యకము” అడవుల గొప్పతనం, పర్యావరణ శాస్త్రం, జాతి పరిరక్షణ ప్రాముఖ్యతపై సమగ్ర సమాచారాన్ని అందిస్తున్నదని మంత్రి సురేఖ ప్రశంసించారు. సమాజంలో పర్యావరణ అవగాహన పెరగాలనే నిబద్ధతతో పుస్తకం రచించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ప్రభుత్వ పర్యావరణ కార్యక్రమాలకు ఇటువంటి రచనలు మద్దతు ఇస్తాయని, కొత్త తరాలకు ప్రకృతి సంరక్షణపై స్ఫూర్తినిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల మధ్య ప్రకృతిని సంరక్షించడం మరింత సవాలుగా మారిందని సురేఖ వ్యాఖ్యానించారు. అడవుల నరికివేత, వాతావరణ మార్పులు, నీటి కొరత వంటి సమస్యలను ఎదుర్కోవాలంటే పర్యావరణానికి అనుకూలమైన చర్యలు అవసరమని తెలిపారు. “అడవులు లేకపోతే జీవసంపద నశిస్తుంది%ొ% వర్షపాతం ప్రభావితం అవుతుంది%ొ% మన జీవనవ్యవస్థ కుదేలవుతుంది” అని ఆమె గుర్తుచేశారు. అడవుల సంరక్షణలో ప్రభుత్వంతో పాటు సామాజిక సంస్థలు, పాఠశాలలు, యువత, సాధారణ ప్రజలు సైతం చురుకుగా పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు. చెట్లు నాటడం, అభివృద్ధి పనుల్లో పర్యావరణ ప్రమాణాలను పాటించడం, అడవి వనరులను కాపాడటంలో అవగాహన పెంచడం వంటి చర్యలు ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. “పర్యావరణ రక్షణ వ్యక్తిగత బాధ్యతగా భావించినప్పుడు మాత్రమే రాష్ట్రం పచ్చగా, ఆరోగ్యంగా ఉంటుంది” అంటూ సురేఖ చెప్పిన సందేశం కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

# ఢిల్లీ బ్లాస్ట్ కేసు దర్యాప్తు వేగం పెంచిన ఏజెన్సీలు

- సర్జన్, ఎంబీబీఎస్ స్టూడెంట్ అరెస్ట్
- ఎర్రకోట సమీపంలోని కార్ బాంబు పేలుడు కేసులో కీలక అరెస్టులు
- ఉగ్ర సంబంధాల అనుమానంతో పంజాబ్ సర్జన్, బెంగాల్ విద్యార్థి
- దేశవ్యాప్తంగా అనుమానాస్పద సంబంధాలపై విస్తృత దర్యాప్తు కొనసాగింపు



(న్యూఢిల్లీ, 15 నవంబర్ 2025)
ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన కార్ బాంబ్ పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై దర్యాప్తు వేగం పెంచిన ఈడీ%-%ఎన్ఐఏ సంయుక్త బృందాలు కీలక అనుమానితులను అరెస్టు చేశాయి. పంజాబ్ పఠాన్‌కోట్‌కు చెందిన 45 ఏళ్ల సర్జన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోగా, పశ్చిమ బెంగాల్ ఉత్తర దినాజ్‌పూర్‌కు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థి నిసార్ అలియాస్ జనిసూర్ అలంను ఎన్ఐఏ అరెస్టు చేసింది. నిసార్ హర్యానాలోని అల్–ఫలా యూనివర్సిటీలో చదువుతూ, లూధియానాలో నివాసముంటున్నాడు. అతని మొబైల్ లోకేషన్ ఆధారంగా నిఘా వేసిన అధికారులు, సూరజ్‌పూర్ మార్కెట్లో అతన్ని పట్టుకున్నారు. అతని వద్ద నుంచి డిజిటల్ పరికరాలు, పలు పత్రాలను స్వాధీనం చేశారు. ఉగ్రవాద మాడ్యూల్‌లతో సంబంధాలున్నాయన్న అనుమానంతో అతన్ని విచారిస్తున్నట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. అయితే పేలుడుతో నిసార్‌కు ప్రత్యక్ష సంబంధాలున్నాయా అన్న విషయం ఇంకా స్పష్టతకు రాలేదు. విచారణ సమయంలో అతను పారిపోవడానికి ప్రయత్నించడంతో, అతన్ని అధికారికంగా అరెస్టు చేసి విచారణ కోసం సిలిగురికి తరలించనున్నారు. నిసార్ కుటుంబ సభ్యులు అతను చదువుకే ప్రాముఖ్యత ఇస్తాడని, ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అతనికి సంబంధం లేదని పేర్కొన్నారు. ఇంతలో, పఠాన్‌కోట్‌లోని ప్రైవేట్ మెడికల్ కళాశాల%-%ఆసుపత్రిలో పని చేస్తున్న సర్జన్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో అతను అల్–ఫలా యూనివర్సిటీలో పనిచేసినట్లు తెలిసింది. వైట్‌కాలర్ టెర్రర్ మాడ్యూల్ కేసులో ప్రధాన అనుమానితులతో సర్జన్‌కు సంబంధాలున్నాయన్న అనుమానాలు ఉన్నాయి. ఘటన అనంతరం ఢిల్లీ, ముంబయి, ముర్షిదాబాద్ సహా అనేక ప్రాంతాల్లో ఏజెన్సీలు దాడులు నిర్వహిస్తున్నాయి. ఇంకా నిసార్‌పై ఉన్న ఆధారాలు, ఆరోపణలపై ఎన్ఐఏ అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# కాంగ్రెస్‌ను ఎవరూ కాపాడలేరు

- సూరత్ సభలో ప్రధాని మోదీ కఠిన వ్యాఖ్యలు
- బీహార్ ఎన్నికలు కులతత్వ విషాన్ని తిరస్కరించాయని ప్రధాని ప్రసంగం
- ప్రతిపక్షాలపై మోదీ ధ్వజమెత్తి, బీహార్ ప్రజల రాజకీయ చైతన్యాన్ని ప్రశంస
- వక్ఫ్ చట్టం, మత రాజకీయాలపై కేంద్రం చేసిన ఆరోపణలు



(సూరత్, నవంబర్ 15)
గుజరాత్ సూరత్‌లో జరిగిన భారీ ప్రజాసభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీహార్ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. బీహార్ ప్రజలు కులతత్వ రాజకీయాలను పూర్తిగా తిరస్కరించారని, అభివృద్ధి ఎజెండాకే ప్రాధాన్యత ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. సూరత్‌లో నివసిస్తున్న బీహార్ వలస కార్మికులను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ, “బీహారీలను కలవకుండా సూరత్‌ను వదిలి వెళ్తే నా ప్రయాణం అసంపూర్తిగా ఉంటుంది” అని అన్నారు. బీహార్ ప్రజలు దేశానికి రాజకీయాలు నేర్పే స్థాయిలో ఉన్నారని ఆయన ప్రశంసించారు. బీహార్ ఎన్నికల్లో కుల ఆధారిత ప్రచారం చేసిన కొన్ని నాయకులను ప్రధాని తీవ్రంగా విమర్శించారు. రెండు సంవత్సరాలుగా కొన్ని “బెయిలబుల్ నాయకులు” బీహార్‌లో కులతత్వాన్ని రెచ్చగొట్టడానికి యత్నించారని, కానీ ప్రజలు అభివృద్ధి పథకాలను మద్దతు ఇస్తూ ఆ రాజకీయాలను తిరస్కరించారని మోదీ అన్నారు. కూటమికి వచ్చిన విస్తృత ఆధిక్యం ప్రజల్లో ఉన్న అభివృద్ధి నమ్మకాన్ని సూచిస్తుందని, 10 శాతం ఓట్ల తేడా బీహార్ ఓటర్ల ఏకగ్రీవ అభిప్రాయానికి నిదర్శనం అని వ్యాఖ్యానించారు. యువత, మహిళలు ప్రతిపక్షానికి సరైన “రిప్లై” ఇచ్చారని కూడా మోదీ అన్నారు. ఈ సందర్భంగా మోదీ వక్ఫ్ చట్టం అంశాన్ని ప్రస్తావించారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో, ముఖ్యంగా తమిళనాడులో అక్రమంగా ఇళ్లను, గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగా మార్చారని ఆరోపించారు. ఈ అక్రమాలను అరికట్టేందుకు కొత్త వక్ఫ్ చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టామని ఆయన తెలిపారు. బీహార్ ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు ఈ చట్టాన్ని అమలు చేయమని ప్రకటించడం మత రాజకీయాలకు నిదర్శనమని మోదీ విమర్శించారు. బీహార్ ప్రజలు ఈ మతాధారిత రాజకీయాలను కూడా తిరస్కరించారని ఆయన అన్నారు. ప్రసంగం చివరలో కాంగ్రెస్‌పై ప్రధానమంత్రి హార్ష్‌గా స్పందించారు. “కాంగ్రెస్‌ను ఇక ఎవరూ కాపాడలేరు” అని మోదీ స్పష్టం చేశారు. దేశం కాంగ్రెస్ విధానాలపై అసంతృప్తిగా ఉందని, ముస్లిం లీగ్%-%మావోయిస్ట్ కాంగ్రెస్‌కు ప్రజలు పూర్తిగా నో చెప్పారని పేర్కొన్నారు. బీహార్ ఫలితాలు ప్రతిపక్షాలకు పెద్ద చెక్ అని, దేశం ఇప్పుడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. సూరత్‌లో బీహార్ వలస కార్మికులు ఆయనకు ఇచ్చిన ఆతిథ్యం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## మైన్ల నిర్మూలన కోసం మ్యాన్ పోర్టబుల్ ఆటోనమస్ అండర్ వాటర్ వాహనాలు

- ఎన్ఎస్టిఎల్-డీఆర్‌డిఓ సంయుక్తంగా అభివృద్ధి చేసిన నూతన తరం వ్యవస్థ
- రియల్‌టైమ్ మైన్ డిటెక్షన్‌కు డీప్ లెర్నింగ్ ఆల్గోరిథమ్ సపోర్ట్
- ఫీల్డ్ ట్రయల్స్‌లో కీలక మిషన్ లక్ష్యాలన్నీ విజయవంతంగా సిద్ధం



(న్యూఢిల్లీ, 15 నవంబర్ 2025
డీఆర్‌డిఓ నేవల్ సైన్స్ అండ్ టెక్నాలజికల్ ల్యాబొరేటరీ కొత్త తరం మ్యాన్–పోర్టబుల్ ఆటోనమస్ అండర్‌వాటర్ వాహనాలు ను స్వదేశీ సాంకేతికతతో విజయవంతంగా రూపొందించింది. మైన్ కౌంటర్‌మెజర్ మిషన్‌ల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన ఈ వాహనాల్లో ప్రముఖ రీసెర్చ్ ల్యాబ్‌లు భాగస్వామ్యం అయ్యాయి. ఈ నూతన వాహనాల్లో సైడ్ స్కాన్ సోనార్, అండర్‌వాటర్ కెమెరాలు ప్రధాన పేలోడ్‌లుగా అమర్చబడ్డాయి. నీటిలోని మైన్‌లకు సమానంగా కనిపించే వస్తువులను రియల్‌టైమ్‌లో గుర్తించి వర్గీకరించే సామర్థ్యం వీటికి ఉంది. డీప్ లెర్నింగ్ ఆధారిత ఆటోమేటెడ్ టార్గెట్ రికగ్నిషన్ టెక్నాలజీతో ఈ వాహనాలు మరింత ఖచ్చితత్వంతో మిషన్‌ను నిర్వహిస్తాయి. అదనంగా, బలమైన అండర్‌వాటర్ అకౌస్టిక్ కమ్యూనికేషన్ సిస్టమ్ ద్వారా మిషన్ సమయంలో ఒక్కో %ాఖఏ% నుండి మరోదానికి డేటా మార్పిడి సులభమవుతుంది. దీనివల్ల పరిస్థితుల అవగాహన (సిట్యువేషనల్ అవేర్‌నెస్) మరింత మెరుగుపడుతుంది. నీటిమైన్లను గుర్తించే సమయాన్ని గణనీయంగా తగ్గించడం ఈ వ్యవస్థ యొక్క ముఖ్య లాభంగా నిలుస్తోంది. ఇటీవల పూర్తైన ఫీల్డ్ ట్రయల్స్‌లో ఈ ల ప్రదర్శన విజయవంతమై, కీలక సాంకేతిక పారామీటర్లు, మిషన్ లక్ష్యాలు అన్ని నిర్ధారిత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు డీఆర్‌డిఓ వెల్లడించింది.

## భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళులు

- ఘనంగా పార్లమెంట్ భవన్‌లో పుష్పాంజలి
- 2021 నుంచి దేశవ్యాప్తంగా ‘జనజాతి గౌరవ దివస్’గా నిర్వహణ
- గిరిజన సమాజానికి మహనీయ నాయకుడిగా బిర్సా ముండా స్మరణ

(న్యూ ఢిల్లీ, 15 నవంబర్ 2025)



భారత గిరిజన సమాజానికి స్ఫూర్తిదాయక నేతగా నిలిచిన భగవాన్ బిర్సా ముండా 150వ జన్మ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ భవన్‌లో పుష్పాంజలి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య నేతలు, పార్లమెంట్ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 2021 నుంచి బిర్సా ముండా జయంతిని దేశవ్యాప్తంగా జనజాతి గౌరవ దివస్గా జరుపుతున్న సందర్భంగా ఈ స్మారక కార్యక్రమం నిర్వహించబడింది. ఆయన చేసిన త్యాగాలు, ఉద్యమాలు భారత గిరిజనుల హక్కుల సాధనలో కీలక మైలురాళ్లుగా నిలిచాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. తన త్యాగం, నాయకత్వం, స్వాభిమాన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, రాబోయే తరాలకు కూడా బిర్సా ముండా జీవితం స్ఫూర్తి నింపుతుందన్నారు.

## శ్రావస్తి జిల్లాలో ఒకే ఇంట్లో ఐదుగురు మృతి

- భార్యా-పిల్లలను హత్య చేసి భర్త ఆత్మహత్య చేసుకున్నట్టు ప్రాథమిక దర్యాప్తు
- ఐదు రోజుల క్రితం ముంబై నుంచి గ్రామానికి వచ్చిన కుటుంబం విషాదాంతం
- డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ బృందాలతో పోలీసులు ఘటనా స్థలంలో విచారణ

(శ్రావస్తి, 15 నవంబర్ 2025)
ఉత్తరప్రదేశ్‌లోని శ్రావస్తి జిల్లా కైలాశ్‌పూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన ఘోర ఘటనతో గ్రామం మొత్తం ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. ముంబైలో పనిచేస్తూ, అక్కడే నివసిస్తున్న రోజ్ అలీ, ఐదు రోజుల క్రితం తన భార్య షహనాజ్, ఇద్దరు కుమార్తెలు, కుమారుడితో కలిసి స్వగ్రామానికి వచ్చాడు. అయితే శుక్రవారం ఉదయం వారు ఇంటి తలుపులు తెరవకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. గ్రామస్థుల సహకారంతో తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లిన వారు, గదిలో రక్తపు మడుగులో పడి ఉన్న షహనాజ్, పిల్లలను కనుగొన్నారు. పక్కనే రోజ్ అలీ ఉరివేసుకుని కనిపించడం కుటుంబ సభ్యులను, గ్రామస్థులను షాక్‌కు గురి చేసింది. వెంటనే పోలీసులు సమాచారం అందుకుని సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణుల బృందాలు పరిశీలన జరిపిన తరువాత, భార్యా%-%పిల్లలను గొంతుకోసి హత్య చేసిన తరువాత రోజ్ అలీ ఆత్మహత్య చేసుకున్నట్టుగా ప్రాథమిక దర్యాప్తు తేల్చింది. కుటుంబ కలహాలే ఈ దారుణానికి కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నప్పటికీ, అసలు కారణం ఇంకా స్పష్టతకు రాలేదు. ఒక్క ఇంట్లో ఐదుగురు మృతి చెందడంతో కైలాశ్‌పూర్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసి, పూర్తి వివరాల కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నారు.





# ముంబై.. మేరీజాన్!

ఆర్థిక రాజధాని ముంబై.. ఆనందకరమైన నగరంగా నిలవడం గొప్ప విషయమని అంటున్నదని బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్. తాజాగా, టైమ్ అవుట్ మ్యాగజైన్ విడుదల చేసిన 'సిటీ లైఫ్ ఇండెక్స్-2025'లో ఆసియాలోనే అత్యంత సంతోషకరమైన నగరంగా ముంబై ఎంపికైంది. ఇదే నగరంలో పుట్టి పెరిగిన 53 ఏళ్ల రవీనా.. ముంబైతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా పంచుకున్నది. "ఇక్కడి ప్రజలే.. ఈ మహానగరపు ఆత్మ. వారి కలలను నెరవేర్చడంలో ముంబై ఎప్పుడూ ముందే ఉంటుంది" అంటూ ముంబైని ఆకాశానికి ఎత్తేసింది. ఇంకా మాట్లాడుతూ.. "ఇక్కడి ప్రజల్లోనే ఈ నగర బలం మొత్తం దాగిఉంది. ఏదైనా సరే ముందుకు సాగడానికి, ఆశాజనకంగా ఉండటానికి ఇక్కడి ప్రజల్లో చెప్పలేని అవగాహన ఉంది. ఇక్కడ అన్నివర్గాల వారూ నివసిస్తారు. కూలీలు మొదలుకొని కోట్లకు పడగలెత్తినవారు కనిపిస్తారు. ఈ నగరం అందరినీ సమాన దృష్టితోనే చూస్తుంది. ఎందుకంటే.. వారంతా ముంబై అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించేవారే కదా!" అంటూ చెప్పుకొచ్చింది. నగరంలో తనకు ఆనందాన్ని కలిగించే ప్రదేశాలెన్నో ఉన్నాయనీ, ప్రశాంతమైన వాతావరణంలో, జీవితాన్ని రీఛార్జ్ చేసుకుంటూ సమయాన్ని గడిపాననీ వెల్లడించింది. ఇక సినీ పరిశ్రమ కేంద్రంగా పెరిగిన రవీనా.. నగరంలోని చిరస్మరణీయ సినిమా షూటింగ్‌ల గురించీ పంచుకున్నది. "సినిమా కోసం నా తండ్రి పడే కష్టాన్ని చూస్తూ పెరిగాను. స్కూల్‌లో కన్నా.. సినిమా సెట్స్‌లోనే ఎక్కువగా గడిపాను. అందుకే.. ఈ సినిమా ప్రపంచం నన్ను అమితంగా ఆకర్షించింది. గోరేగావ్ ఫిల్మ్ సిటీ, దక్షిణ ముంబై లాంటి ప్రదేశాలలో జరిగే షూటింగ్స్.. నా జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి" అంటూ గతాన్ని గుర్తుచేసుకున్నది. కొన్నేళ్లుగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ.. ముంబై నగర ఆత్మ, స్ఫూర్తి ఏమాత్రం మారలేదని చెబుతున్నది. దివంగత బాలీవుడ్ దర్శకుడు రవి టాండన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది రవీనా టాండన్. 'పథర్ కే ఫూల్'లాంటి సూపర్ హిట్ చిత్రంతో పరిశ్రమలోకి అడుగుపెట్టి.. 'గోల్డెన్ లెగ్' ట్యాగ్ అందుకున్నది. ఆ తర్వాత హిట్టుమీద హిట్టు కొడుతూ.. బాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నది. ఒక్క ఏడాదిలోనే ఎనిమిది బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకున్నది. అడపాదడపా సినిమాలు చేస్తున్నా.. లైమ్‌లైట్‌కు మాత్రం దూరంకాలేదు. ప్రస్తుతం రవీనా నట వారసురాలిగా ఆమె ముద్దుల తనయ రషా తడానీ కొనసాగుతున్నది.

# కోటాలా నటించాలన్నదే నా కోరిక



'సమోసా తింటావా.. శిరీషా!' అంటూ ప్రేక్షకులకు సుపరిచితుడయ్యాడు సినీనటుడు తిరువీర్. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండానే.. ఇండస్ట్రీకి వచ్చి, విలక్షణమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. డిగ్రీలో ఉన్నప్పుడే సినిమాల్లోకి రావాలని ఫిక్సయి.. థియేటర్ ఆర్టిస్ట్ అవతారమెత్తాడు. అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ అసిస్టెంట్ డైరెక్టర్‌గా టీటౌన్‌లోకి అడుగుపెట్టాడు. 'బొమ్మల రామారం'తో మల్లేశ్‌గా తెరపై సందడిచేశాడు. ఆ తర్వాత లలన్ సింగ్‌గా జార్జిరెడ్డితో తలపడి.. 'మసూద'తో మంచి విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'తో ప్రేక్షకులను రిపీటెడ్‌గా థియేటర్లకు రప్పిస్తున్నాడు. తెలుగు సినీపరిశ్రమలో 'కోట శ్రీనివాసరావు'లా అన్నిరకాల క్యారెక్టర్లు చేయాలన్నదే తన కోరికని చెబుతున్నాడు. ఈ సందర్భంగా థియేటర్ ఆర్టిస్ట్ నుంచి ఆన్‌స్క్రీన్ వరకు సాగిన తిరువీర్ ప్రయాణం ఆయన మాటల్లోనే.. అమ్మానాన్నల రెక్కల కష్టమే నన్ను మంచి నటుణ్ని చేసింది. మాది రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ దగ్గర మామిడిపల్లి గ్రామం. అమ్మ పేరు వీరమ్మ. నాన్న వెంకటరెడ్డి. ముగ్గురు అక్కల ముద్దుల తమ్ముణ్ని నేను. నా చిన్నప్పుడే ఊళ్లో పొలాలన్నీ అమ్ముకొని వలసకూలీలుగా మారి.. కాటేదాన్‌లో స్థిరపడ్డాం. హైదరాబాద్ కల్చర్‌కు అలవాటు పడిన నేను.. సిటీ కాలేజీలో డిగ్రీ పూర్తిచేశాను. చదువుకునే రోజుల్లోనే మోడలింగ్, యాక్టింగ్‌ను నా లక్ష్యంగా మార్చుకున్నా. దానికితోడు సిటీ కాలేజీలో ఎప్పుడుచూసినా ఏదో ఒక షూటింగ్ జరుగుతుండేది. ఆ ప్రభావం నామీద బలంగా పడింది. యాక్టింగ్ నేర్చుకోవాలనే కోరిక చాలా ఉండేది. కానీ, డబ్బులు పెట్టి నేర్చుకునేంత స్తోమత లేక వెనుకడుగు వేశాను. నా ఇష్టాలు తెలిసిన మిత్రులు కొంతమంది యాక్టింగ్ నేర్చుకోవాలంటే తెలుగు యూనివర్సిటీలో థియేటర్ ఆర్ట్స్ కోర్సులో చేరమని సలహా ఇచ్చారు. అలా రెండేండ్ల థియేటర్ ఆర్టిస్ట్ కోర్సులో అడ్మిషన్ తీసుకున్నా. కోర్సు పూర్తి చేసిన తర్వాత సినిమా అవకాశాలను వెతుక్కుంటూనే కొన్నిరోజులు ఫ్రీలాన్సర్‌గా, ఎఫ్ఎం ఆర్జేగా పనిచేశా. నాటకరంగం మీద ఇష్టంతో టాక్స్ ఫ్రీ, కిషోర్ శాంతభాయ్ కాలే, న్యూ భారత్ కేఫ్, బర్బరీకుడు, కొంతం దిలీప్ తెలుగులోకి అనువాదం చేసిన ఒక దళారి పశ్చాత్తాపం వంటి 50కి పైగా నాటకాల్లో వివిధ రకాల పాత్రలు వేసి జనాలను మెప్పించా. 2016 వరకు నాటకరంగానికి ఫుల్‌టైం పనిచేసినా, ఈ తర్వాత నుంచి 2022 వరకు సమయం ఉన్నప్పుడు మాత్రమే పాల్గొనేవాణ్ని.

## అందుకే ఆఫ్‌స్క్రీన్‌పై..

ఒకవైపు థియేటర్ ఆర్టిస్ట్‌గా మంచిపేరు వచ్చినా, మనసంతా సినిమాలపైనే ఉండేది. ఎప్పుడెప్పుడు స్క్రీన్‌మీద నన్ను నేను చూసుకుంటానా!? అని ఆశగా ఎదురుచూసేవాణ్ని. మా కాలేజీ సీనియర్ ఖాజాపాషా 'డాటర్ ఆఫ్ వర్మ' సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడని తెలిసి, అందులో నన్ను అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేయమని నా ఫ్రెండ్స్ సలహా ఇచ్చారు. ఈ పని ఆఫ్‌ది స్క్రీన్ అని తెలిసినా అవకాశాలకోసం తప్పలేదు. ఖాజాపాషాతో కలిసి పనిచేస్తే పరిచయాలు పెరుగుతాయని ఆ సినిమాకు ఓకే చెప్పా. సిద్ధార్థ్, రవితేజ లాంటి హీరోలు కూడా ఒకప్పుడు డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌నుంచే వచ్చారని గుర్తుచేసుకుంటూ నన్ను నేను మోటివేట్ చేసుకున్నా. చాలా సినిమాలకు ఆడిషన్స్ ఇచ్చినా కూడా అంత త్వరగా అవకాశాలు రాలేదు. పట్టువిడవకుండా ప్రయత్నిస్తున్న సమయంలోనే.. 'ఏం మంత్రం వేశావే'లో తొలి అవకాశం వచ్చింది. అయితే, ఆ సినిమా ఆలస్యంగా విడుదల కావడంతో 2016లో 'బొమ్మల రామారం' సినిమాతో మల్లేష్‌గా తొలిసారి స్క్రీన్‌పై కనిపించా. ఆ తర్వాత అడపాదడపా అవకాశాలు వచ్చినా జార్జిరెడ్డి సినిమాతోనే నేనంటే చాలామందికి తెలిసింది.

## రెండోవారం కూడా సక్సెస్‌ఫుల్‌గా

ఒకరోజు ఉస్తాద్ సినిమా డైరెక్టర్ ఫోన్ చేసి 'నాకు తెలిసినవాళ్ల దగ్గర ఒక కథ ఉంది వింటావా!?' అని అడిగితే రమ్మన్నాను. విన్నంత సేపు నవ్వుతూనే ఉన్నాను. ఆ కథలోని సంఘటనలన్నీ మనం నిత్యం ఎదుర్కొనేవే! జనాలకు కచ్చితంగా నచ్చుతుందని వెంటనే ఒకే చెప్పాను. సక్సెస్ కంటే ముందు నా హ్యాపీనెస్‌ను కోరుకుంటా. అందుకే 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'లో నటించేందుకు ఒప్పుకొన్నా. అంతే కాకుండా, ఈ సినిమాకు కో ప్రొడ్యూసర్‌గానూ ఉన్నా. రెమ్యునరేషన్ తీసుకోకుండా లాభం వస్తే ఇవ్వండని చెప్పా. కేవలం 35 రోజుల్లోనే షూటింగ్ మొత్తం పూర్తిచేశాం. గతంలో '1978 పలాస' సినిమా చేస్తున్నప్పుడు శ్రీకాకుళం యాసను నేర్చుకున్నాను కాబట్టి ఈ సినిమాకు ఆ యాసలో ఇమిడిపోయాను. సినిమా విడుదల కాగానే ప్రేక్షకులు బాగా ఆదరించారు. టాలీవుడ్‌లోని ప్రముఖులు ఫోన్లు చేస్తూ, ట్వీట్ చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. విడుదలైన రెండోవారం కూడా సినిమా థియేటర్లలో ఉందంటే.. జనాలు అంతలా ఆదరిస్తున్నారన్నమాట. ఇక్కడ రానా గారి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఆయన షూటింగ్ బిజీలో ఉండి కూడా ఫోన్‌చేసి మరీ అభినందించారు. ఇప్పుడే కాదు, నాకు ఆయన చాలా విషయాల్లో సపోర్టుగా నిలిచారు.

# ప్రేమకు అర్థం మారేలే..



ప్రస్తుతం 'ప్రేమ' అనే మాటకు అర్థమే మారిపోయిందని అంటున్నాడు బాలీవుడ్ సీనియర్ హీరో అజయ్ దేవ్‌గన్. తమకాలంలో 'ప్రేమ'కు ఎంతో విలువ, ప్రాధాన్యత ఉండేదనీ.. కాలక్రమంలో దాని విలువ తగ్గిపోతున్నదని ఆవేదన వ్యక్తంచేస్తున్నాడు. తన తాజా సినిమా 'దే దే ప్యార్ దే 2' ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా.. ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చాడు అజయ్ దేవ్‌గన్. ఈ సందర్భంగా.. ప్రేమ, పెళ్లి విషయాలపై తన అభిప్రాయాలను పంచుకున్నాడు. "మన తరంలో.. 'ఐ లవ్‌యూ' అని చెప్పడం చాలా పెద్ద విషయం. ఎదుటివారిపై ఎంతో ప్రేమ, నమ్మకం ఉంటేనేగానీ చెప్పేవాళ్లం కాదు. కానీ, ఇప్పుడు ఆ మాటలకు అర్థం, విలువ లేకుండా పోయింది. 'ప్రేమ' లోతు ఇప్పటివారికి అర్థం కావడంలేదు" అంటూ చెప్పుకొచ్చాడు. అయితే, అంతకుముందు అజయ్ దేవ్‌గన్ భార్య, బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ కూడా ప్రేమ-పెళ్లి విషయంపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. పెళ్లికీ ఒక ఎక్స్‌పైరీ డేట్ ఉండాలని, రెన్యువల్ ఆప్షన్ కూడా ఉండాలని కాజోల్ చెప్పడం.. అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అజయ్ దేవ్‌గన్-కాజోల్‌ది బాలీవుడ్‌లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రేమకథలలో ఒకటి. 1995లో వచ్చిన 'హల్చల్' సినిమా సెట్స్‌లో.. వీరిద్దరూ మొదటిసారి కలుసుకున్నారు. స్నేహంతో మొదలు పెట్టి.. ప్రేమికులుగా మారారు. దాదాపు నాలుగేళ్ల డేటింగ్ తర్వాత.. 1999లో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత కూడా పలు విజయవంతమైన చిత్రాలలో కలిసి నటించారు. అయితే, ప్రేమ-పెళ్లి వ్యవహారంపై ఈ బాలీవుడ్ కపుల్ చేసిన వ్యాఖ్యలు.. ప్రస్తుతం నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. 26 ఏళ్ల వైవాహిత జీవితం నేపథ్యంలో.. కాజోల్-అజయ్ దేవగన్ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం ఏమిటా? అని నెటిజనం ఆశ్చర్యపోతున్నది. 'ఆ వ్యాఖ్యల వెనక మర్మం ఏమిటా?' అని బుర్రలు బద్ధలు కొట్టుకుంటున్నది. ఇక సినిమాల విషయానికి వస్తే.. కాజోల్ ఇటీవలే మా, సర్జమీన్ చిత్రాలతో ప్రేక్షకులను పలకరించింది. ప్రస్తుతం 'మహారాజ్ఞి' సినిమా చిత్రీకరణ దశలో ఉన్నది. అజయ్ దేవ్‌గన్ కూడా మంచి జోష్‌మీద సినిమాలు చేస్తున్నాడు. తాజాగా, 'దే దే ప్యార్ దే2'తో మరో హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు.

## మెరుపు వెనక

# ఉరుము!

సోషల్ మీడియా.. ఎవరో ఒకరిని ఒక్కసారిగా ఆకాశానికి ఎత్తేస్తుంది. ఫొటోనో-వీడియోనో.. డ్యాన్సో-డైలాగో.. ఏదో ఒకదాన్ని తెగ వైరల్ చేసేస్తుంది. అందులో కనిపించిన వారిని ఓవర్‌నైట్ స్టార్‌గా మార్చేస్తుంది. ప్రస్తుతం మరాఠీ నటి గిరిజ ఓక్ కూడా.. అలాంటి వైరల్ ఫేమ్‌నే అందుకున్నది. తాజాగా, ఓ యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో పాల్గొన్నది గిరిజ. నీలిరంగు చీరలో సింపుల్‌గానే ముస్తాబైనా.. తన అందంతో అందరినీ కట్టిపడేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతున్నాయి. దాంతో, నిన్నమొన్నటి దాకా ఎవరికీ పెద్దగా తెలియని గిరిజ.. ఇప్పుడు జాతీయ స్థాయిలో తెగ ట్రెండ్ అవుతున్నది. దాంతో, 'ఎవరీ గిరిజ?' అంటూ నెట్టింట సెర్చ్ మొదలైంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్.. గిరిజ ఓక్ స్వస్థలం. డిగ్రీ తర్వాత నాటకరంగంలోకి ప్రవేశించింది. థియేటర్ ఆర్ట్స్ ప్రావీణ్యం సంపాదించి, మొదట్లో కొన్ని యాడ్ ఫిల్మ్స్ చేసింది. ఆ తర్వాత సినిమాలు, సీరియల్స్‌లోకి ఎంటరైంది. మరాఠీతోపాటు హిందీలోనూ అవకాశాలు దక్కించుకుంది. తారే జమీన్ పర్, షోర్ ఇన్ ది సిటీ, జవాన్ లాంటి సినిమాల్లో నటించింది. కార్టెల్, మోడ్రన్ లవ్ ముంబై వెబ్‌సిరీస్‌లతోనూ మంచిపేరు తెచ్చుకుంది. అయితే, దాదాపు 20 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉంటూ, 30 వరకూ ప్రాజెక్టులలో పనిచేసినా ఈ నటికి పెద్దగా గుర్తింపు రాలేదు. కానీ, ఒకేఒక్క యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూ.. గిరిజ ఓక్‌ను జాతీయస్థాయి సెలెబ్రిటీగా మార్చేసింది. ఓవైపు గిరిజ ఓక్‌ను దేశవ్యాప్తంగా తెగ వైరల్ చేసిన సోషల్ మీడియా.. మరోవైపు ఆమెకు లేనిపోని చిక్కులు తెచ్చిపెడుతున్నది. కొందరు గిరిజ ఫొటోలు, వీడియోలను ఏఐ టెక్నాలతో అశ్లీలంగా మార్ఫింగ్ చేస్తున్నారు. వాటిని సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారు. ఈ మార్ఫింగ్ ఫొటోలపై గిరిజ ఓక్ తాజాగా స్పందించింది. ఏఐతో సృష్టించిన మార్ఫింగ్ ఫొటోల వల్ల తాను ఇబ్బంది పడుతున్నట్లు చెప్పుకొచ్చింది. ముఖ్యంగా, తన 12 ఏళ్ల కొడుకు భవిష్యత్తు గురించి ఆందోళన వ్యక్తం చేసింది. "ఇప్పుడు వైరల్ అవుతున్న మార్ఫింగ్ ఫొటోలను చాలామంది చూసి వదిలేస్తారు. కానీ, అవి ఇంటర్నెట్లో శాశ్వతంగా ఉండిపోతాయి. నా 12 ఏళ్ల కొడుకు ఇప్పుడు సోషల్ మీడియా వాడటం లేదు. కానీ, భవిష్యత్తులో వాడవచ్చు. అప్పుడు ఈ మార్ఫింగ్ ఫొటోలను చూస్తే? ఆ ఆలోచనే నాకు భయాన్ని కలిగిస్తున్నది" అంటూ భావోద్వేగానికి గురైంది. ఆ ఫొటోలను వెంటనే సామాజిక మాధ్యమాల్లోంచి తొలగించాలని విజ్ఞప్తి చేసింది.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

విలేకరుల
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ర
పనిచేయుటకు



# గ్రంథాలయాలు సమాజానికి గుండెకాయ లాంటివి

## జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్



**తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 15:**
మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈరోజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ( డి పిఆర్ఓ) పసునూరి రాజేంద్రప్రసాద్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పుస్తకాలు జ్ఞానాన్ని అందిస్తాయి, అటువంటి జ్ఞానం ,మానవతా హృదయాన్ని అందించే గ్రంథాలయాలు సమాజానికి గుండెకాయ లాంటివి అని అన్నారు ప్రపంచాన్ని మార్చే శక్తి పుస్తకానికి మాత్రమే ఉన్నదని ,మంచి వ్యక్తిత్వం మంచి సమాజం,పుస్తకల ద్వారా మాత్రమే ఏర్పడుతుంది, కాబట్టి బాల్యం



నుండే చదువుతో పాటు పుస్తక పఠనం పట్ల పిల్లలలో ఆసక్తి పెచ్చితనే విజ్ఞానవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చుని , పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ పుస్తక ప్రదర్శనలో బాల సాహిత్యం ఆధ్యాత్మిక సాహిత్యం, అభ్యుదయ సాహిత్యం, ప్రగతిశీల సాహిత్యం, రెఫరెన్స్, నవలలు ,దేశ నాయకుల చరిత్రలు, నిఘంటువులు ,పోటీ పరీక్షలకు సంబంధించిన అకాడమీ పుస్తకాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు జి విజేందర్ ,సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి , బి యాదమ్మ గ్రంథాలయ పాఠకులు ముఖేష్, శ్రీకాంత్ శారద, దేవ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున స్కూల్లో ప్లే స్టేషన్ ప్రారంభించిన

## నకరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :నవంబర్ 15:**
రామన్నపేట మండల కేంద్రంలోని నాగార్జున పాఠశాల ప్లే స్టేషన్ ను నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు జమీరుద్దీన్, జెల్ల వెంకటేష్, రామిని రమేష్, అక్రమ్, రామన్నపేట మాజీ సర్పంచ్ శిరీష శిరీషపృధ్విరాజ్ నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్. నాగరాజు పాఠశాల సిబ్బంది మరియు తదితరుల పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించి పేరు ప్రఖ్యాతులు పొందాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 15 :**
రామన్నపేట మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. శనివారం నాడు పట్టణంలోని కొమ్మాయిగూడెం రోడ్డులో అక్కెనపల్లి నాగేష్ ఏర్పాటు చేసిన రితిక క్లినిక్,మెడికల్ హాల్%డ% దయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభించి మాట్లాడారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ కె అరుణాదేవి, ఎండి, డీజీవో డాక్టర్.కే వేణుగోపాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని సూచించారు.20 సంవత్సరాల అనుభవం కలిగిన డాక్టర్ కె. అరుణా దేవి తో మెరుగైన వైద్య సేవలు నిర్వాహకులు అక్కెనపల్లి నాగేష్ వైద్య సేవలో 20 సంవత్సరాలు అనుభవం కలిగిన డా.అరుణాదేవితో వైద్య సేవలు నిర్వహిస్తున్నామని మండల ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని క్లినిక్ నిర్వహకులు అక్కనపెల్లి నాగేష్ తెలిపారు. గర్భిణి మరియు స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు డా..కే.అరుణాదేవి ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు వైద్య సేవలు అందిస్తుందని మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ అన్ని రకాల రక్త మూత్ర,షుగర్, లిఫిడ్ ప్రొఫైల్,లివర్ ఫంక్షన్, థైరాయిడ్,ఎలక్ట్రోలైట్స్,డెంగ్యూ తదితర రక్త పరీక్షలు మూత్ర పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.వీరి వెంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, గుత్తా నర్సిరెడ్డి,గోదాసు పృథ్వి రాజ్,జెల్ల గోదాసు పృథ్వి రాజ్,జెల్ల వెంకటేష్,రామిని రమేష్, వనం చంద్రశేఖర్,బండ దామోదర్ రెడ్డి,బొడ్డు సురేందర్ రావు,కోట సుధాకర్,ఎండి అక్రమ్, నక్క యాదయ్య,చలమల్ల లింగారెడ్డి,పల్లపు రాములు, బొంత మల్లేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతివేడుకలు


## నివాళులు అర్పించిన ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ



**తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 16:**
భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో కొమురం భీం విగ్రహం వద్ద బిర్సా ముండా చిత్ర పటానికి నివాళులు అర్పించిఅనంతరం ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూనం శ్రీనివాస్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, టీ పీ జె ఏ సి స్టేట్ కో కన్వీనర్ మైస శ్రీనివాసులుసంయుక్తంగా మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాట చరిత్రలో బిర్సా ముండా పోరాటం అజరామరమైనదాని, ఆయన గొప్ప దేశభక్తి కలిగిన పోరాటయోధుడని అంతేకాకుండా ఆదివాసి సమాజానికి హక్కులు, స్వాభిమానం, ఆత్మగౌరవం కోసం పోరాడిన ధైర్యవంతుడైన నాయకుడన్నారు. బిర్సా ముండా 15 నవంబర్ 1875లో జార?ండ్‌లోని ఉలిహాటు గ్రామంలో జన్మించారనీ. ఆ కాలంలో ఆదివాసీలు అన్యాయాలకు గురవుతూ, భూములు కోల్పోతూ, బ్రిటిషు పాలనలో మరియు జమీందార్ల అణచివేతకు గురై దుర్భర జీవితం గడుపుతున్నా తరుణంలో బిర్సా ముండా వీరుడిలా ఉదయించాడన్నారు.చిన్న వయస్సులో తన సమాజం ఎదుర్కొంటున్న అన్యాయం గురించి తెలుసుకొని, వారిని ఏకతాటిపైకి తెచ్చాడు. ఆయన ప్రారంభించిన “ఉల్గులాన్” (%ఱష్ట్రవ +తీమ్ఞ్ ౧బఎబశ్రీ%) ఉద్యమం బ్రిటిషు పాలనపై ఒక శక్తివంతమైన తిరుగుబాటనీ, ఈ ఉద్యమం గిరిజన హక్కులకు, భూమి రక్షణకు,స్వేచ్ఛకు ఒక జ్వాలగా నిలిచిందన్నారు. భగవాన్ బిర్సా ముండా ప్రజలకు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక చైతన్యం కలిగించారనీ, ఆయన ప్రజలను మద్యం వ్యసన%శీ%, సామాజిక అన్యాయాల నుండి బయట పడమని ప్రేరేపించారనీ, ఆయన ఉపదేశాలు “అర్సోర్ మతం” (%దీఱతీయి =వశ్రీఱస్త్రఱశీఅ%) గా ప్రసిద్ధి చెందాయన్నారు.బిర్సా ముండా 25 ఏళ్ల స్వల్ప జీవితంలోనే బ్రిటిషును భయపెట్టగలిగిన నాయకునిగా ఎదిగారనీ, ఆయన చేసిన పోరాటం ఫలితంగా బ్రిటిషు ప్రభుత్వం లి“చోటా నాగ్‌పూర్ టెనెన్సీ చట్టం (%జచీ-ూాష్%)”లిను ప్రవేశపెట్టిందనీ ఈ చట్టం ఆదివాసీలకు భూమి హక్కులు ఇచ్చి, దోపిడీ నుండి రక్షించిందనీ ఇది బిర్సా ముండా పోరాటానికి అమూల్యమైన ఫలితమన్నారు. 1900లో ఆయన స్వర్గస్తులైనా, ఆయన ఆత్మవిశ్వాసం, ధార్మికత, ధైర్యం నేటికీ కోట్లాది భారతీయులను ప్రేరేపిస్తోందనీ, ఆయన త్యాగం భారత చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన చూపిన మార్గం నేటికీ ఆదివాసి సమాజ అభివృద్ధికి మార్గదర్శకామన్నారు.ఈ కార్యక్రమంలో వాసం రామకృష్ణ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్, వాసం ఆనంద్ కుమార్ న్యాయవాది, కోర్స నరేష్, సహదేవ్, శశి, బుల్లెట్ వెంకన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిర్సా ముండా ఆశయాలే స్ఫూర్తిగా పని చెయ్యాలి.

## -బెల్లయ్య నాయక్.



**బయ్యారం,తోవ్వ,నవంబర్ 15.**
స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసీల ఆరాధ్య దైవం బిర్సా ముండా (బిర్సా భగవాన్)150వ జయంతి సందర్భంగా గాంధీభవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసి విభాగం అధ్యక్షులు,ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్,ఈ కార్యక్రమంలో బయ్యారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఆదివాసి గిరిజన కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలపెంట గ్రామంలో సాగు రైతులకు కార్డుల పంపిణీ.

## -సేంద్రీయ ఎరువుల పట్ల ఏజెన్సీ రైతులకు అవగాహన కార్యక్రమం.

## -ఏఓ రాజు



బయ్యారం,తోవ్వ,నవంబర్ 15.:
మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామం ఇసుకమేధిని మండల వ్యవసాయ అధికారి రాజు వారి సిబ్బంది శనివారం సందర్శించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులను కలుసుకున్నట్లు వారు తెలిపారు.అకర్బన ఎరువుల వాడకాన్ని యూరియాను తగ్గించి, సమగ్ర పోషక నిర్వహణ,సేంద్రీయ ఎరువుల వాడకాన్ని వాడటం వల్ల భూమి సారవంతంగా మారి పంటల దిగుబడి ఎక్కువగా సాధించవచ్చు అని అన్నారు.సేంద్రీయ ఎరువులు ప్రోత్సహిస్తామనే ప్రతిజ్ఞ చేశారు.పంటల నమోదు,సమగ్ర ఎరువుల యజమాన్య పత్రం ద్వారా వారి గ్రామంలో యూరియాను పంపిణీ చేసినట్లు తెలిపారు.బయ్యారం వ్యవసాయ శాఖ అధికారి ఏఓ రాజు తమ ఇంటి వద్దకే కార్డుల పంపిణీని చెయ్యడం పట్ల రైతులు చాలా సంతోషంగా ఉన్నారని,ఈ విధానం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,అధికారులను రైతులు అభినందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఇఓ, తేజస్విని,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అయిడిన్ లోపం వలన వచ్చే వ్యాధుల పై అవగాహనా



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్15:**
రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అయోడిన్ లోపం వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.గోపాల్ హెచ్ ఇ ఓ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులుసిగరెట్లు, బీడీలు, గుట్కా, జర్దా, పాన్ మసాలా, తంబాకు వంటివి వాడకూడదని, చెడు వ్యసనాలు బారిన పడకూడదని,పొగాకు వాడకం వల్ల కలిగే క్యాన్సర్ ముఖ్యంగా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్,శ్వాస సంబంధిత వ్యాధులు, గుండె సంబంధ మైన సంభవిస్తాయని చెప్పడం జరిగింది, యువత చెడు అలవాట్లకు అలవాటు కావొద్దని, మాదాక ద్రవ్యలకు అలవాటు కావద్దని తెలియచేసినారు. మరియు అయిడిన్ లోపం వలన థైరా యిడు, గొయిటర్, బుద్ధిమాంద్యం, ఎదుగుదల లోపిస్తాసి అని అందరూ అయోడిజడ్ సాల్ట్, ఉదయించే సూర్యుని గుర్తు ఉన్న ఉప్పును వాడవాలెనని తెలియజేసినారు... వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేత లకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టర్ శేఖర్, ఏఎన్ఎంలు అరుంధతి, సునీత, బాలమణి ఆశ

## పూర్తిస్థాయి ఫీజు బకాయిలు విడుదల చేయాలి.

### ఏఐఎస్ఎఫ్

**యాదాద్రి జిల్లా: భువనగిరి: తొవ్వ ప్రతినిధి : నవంబర్ 15**



యాదాద్రి భువనగిరి జిల్లా ఏఐఎస్ఎఫ్ ఆఫీస్ బేరర్ సమావేశం జిల్లా అధ్యక్షులు వస్తుపూల అభిలాష్ అధ్యక్షతన శనివారం భువనగిరిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ఫీజులు నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, ఫైర్, ల్యాబ్, క్వాలిఫైడ్ లెక్చరర్స్, కనీస మౌలిక సదుపాయాలు లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్, మౌలిక సదుపాయాలు కల్పించాలని.. వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు, బెస్ట్ అవలేబుల్, బకాయిలు, స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల చేయాలని ఆ ప్రభావం యాజమాన్యాల కంటే విద్యార్థులపై ఎక్కువ పడుతుందని ప్రభుత్వం ఆలోచించి విద్యార్థులకు న్యాయం చేయాలని సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు పెరిగిన కాస్మత్ చార్జీలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు చలికాలంలో విద్యార్థులకు దుప్పట్లు స్వెటర్లు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మారపాక లోకేష్ ,జానీ,చందు, సాయికుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లనుపరిశీలించిన ఎంపీడీవో వనపర్తి. అద్వైత.



**ఖానాపూర్, నవంబర్ 15, తొవ్వ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలోభాగంగా .ఖానాపూర%శ్% మండలంలోఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన రాగం పేట గ్రామంలో కుందనపెల్లి మాదవి సంపత్ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల ఫైనల్ బిల్లునులక్షరూపాయలు వేయడం జరిగినది ఈరోజు ఖానాపూర్ మండలంలోని ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ఫైనల్ రాగం పేట గ్రామంలోని సంపత్ మాధవి వాళ్ల కుటుంబానికి అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇంటిని పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి. వనపర్తి అద్వైత ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నవీన మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి మాలతిసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి

**తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 15**

మంచాల మండలం ఆరుట్ల గ్రామం లో ని అక్షయ ఫంక్షన్ హాల్లో జరిగిన ప్రజాసంఘాల నాయకుడు కంబాల పల్లి భాస్కర్ కూతురి నిశ్చితార్థ వే డుకలు ముఖ్య అతిథిగా పాల్గొన్న మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గరాములు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ ఆరుట్లగ్రామ శా ఖ అధ్యక్షుడు రావుల భాష ఇందిర మ్మ కమిటీ సభ్యులు కంబాలపల్లి బుగ్గరాములు చెరుకునరసింహ గౌడ్ మార లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతటి రాజుగౌడ్ మాధగోని జంగయ్య గౌడ్ ప్రజాగళం దామెర భూపా ల్ జోగు జగన్ వంగల బుగ్గ రాము లు తదితరులు పాల్గొన్నారు



# షుగర్ వ్యాధి ఉన్నవారు ఏమి తినకూడదా,

## వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయి, షుగర్ ఎక్కువైతే ఏమవుతుంది, విసెరల్ ఫ్యాట్ అంటే ఏమిటి,

### డాక్టర్ బసవయ్య చౌదర్, తో తొవ్వ ప్రతినిధి పూర్ణచందర్ ప్రత్యేక కథనం






షుగర్ వ్యాధి ఉన్నవారు ఆహార నియమాల్లో హెచ్చుతగ్గులు పాటించాలని షుగర్ లెవెల్స్ ఎక్కువైతే ఇబ్బందికర పరిస్థితిలో ఎదుర్కోవాల్సి వస్తుందని, లెవెల్స్ తక్కువైనా కూడా కోమాలోకి వెళ్లే పరిస్థితి ఉంటుందని ఖమ్మం జిల్లా కేంద్రం లోని ప్రశాంతి హాస్పిటల్ లో గ్యాస్ట్రో సర్జన్ తెలిపారు. శనివారం తొవ్వ న్యూస్ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ షుగర్ వ్యాధి, విసెరల్ ఫ్యాట్, గురించి క్లుప్తంగా వివరించి తెలిపారు. డయాబెటిస్ అని కూడా అనబడే ఈ వ్యాధి ఇన్సులిన్ హార్మోన్ స్థాయి తగ్గడం వల్ల కలిగే అనియంత్రత మెటబాలిజం, రక్తంలో అధిక గ్లూకోజ్ స్థాయి వంటి లక్షణాలతో కూడిన ఒక రుగ్మత అని అన్నారు. లక్షణాలు ఈ విధంగా ఉంటాయని తెలిపారు. అతి మూత్రం, (పాలీ యూరియా) దాహం ఎక్కువగా వేయటం చూపు మందగించటం. బరువు తగ్గటం. మలబద్ధకం. లాంటివి షుగర్ వ్యాధి ముఖ్య లక్షణాలు అని ఆయన అన్నారు. రక్తంలో గ్లూకోస్ స్థాయి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు హైపర్ గ్లైసిమియా, సంభవిస్తుందని అన్నారు. ఈ హైపర్ గ్లైసిమియా, ఏ వయసు వారినైనా ప్రభావితం చేయవచ్చు అని అన్నారు.ఎక్కువగా అధిక దాహం,ఆకలి, అలసట, సాధారణ కంటే ఎక్కువ మొత్తంలో మూత్ర విసర్జన చేయాల్సి రావటం ఇలాంటివి లక్షణాలు ఉంటాయని అన్నారు. తీపి పదార్థాలు తక్కువ తీసుకోవడం కోపదార్థాలు మటన్ లాంటివి తినకుండా చేపలు, చికెన్ లాంటివి తినవచ్చు అని ఆయన తెలిపారు. రోజుకు కనీసం నాలుగు కిలోమీటర్లు వరకు నడవాలి అని ఆయన సూచించారు.

**–విసెరల్ ఫ్యాట్ ఎందుకు ప్రమాదకరం?**

విసెరల్ ఫ్యాట్ అనేది అవయవాల చుట్టూ ఉండే కొవ్వు కణజాలం మరియు చేతులు లేదా కాళ్ల చుట్టూ తరచుగా కనిపించే సబ్కటానియస్ కొవ్వుకు భిన్నంగా ఉంటుందని తెలిపారు. విసెరల్ కొవ్వు కణజాలం జీవక్రియ మరియు దీర్ఘకాలిక శోథ రుగ్మతలతో ముడిపడి ఉంటుందన్నారు. ఫ్యాట్ కూడా ప్రమాదకరంగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్య కరమైన విసరెల్ ఫ్యాట్ కొవ్వు అనేది తెల్లటి కొవ్వు కణజాలం లాగా ఉంటుందన్నారు. ఈ కణజాలం ఉదర కొహరంలో నిల్వ చేయబడుతుంది. ఉబకాయంతో సంబంధం ఉన్న వారికి పెరిగిన విసరల్ కొవ్వు నిల్వలు జీవక్రియ రుగ్మతల తోపాటు బాడీ వాపు లాగా వస్తుందని అన్నారు. విసెరల్ కొవ్వులో మార్పులు జీవ ప్రక్రియ సింద్రోములను అభివృద్ధి చేసే లక్షణాలను కలిగి ఉంటుందన్నారు,

## విజ్ డమ్ హైస్కూల్ లో ఘనంగా జరిగిన స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు.




**నర్సంపేట, నవంబర్ 15, తొవ్వ న్యూస్:**

విజ్ డమ్ హైస్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పిల్లలే ఉపాధ్యాయులుగా మారి బోధనలోని మాధుర్యాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట సీఐ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ బాల, బాలికల్లో నిద్రాణమై ఉన్న శక్తులను వెలికితీయడానికి, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుటకు ఇట్టి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థులు నేరుగా బోధనా పద్ధతులను తెలుసుకోవచ్చని, తద్వారా వారు అన్ని రంగాల్లో రాణించగలుగుతారని వారు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని కనబరచాలని వారు తెలిపారు. భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారు చెప్పినట్లు నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, మన దేశ అభివృద్ధి పిల్లలైన మీ పైనే ఆధారపడి ఉందని, విద్యార్థులు బాల్య దశ నుండే క్రమశిక్షణతో తల్లిదండ్రులు, గురువులు బోధించిన మార్గంలో నడవాలని తద్వారా తమకు ఉజ్వల భవిష్యత్తు సాకార మవుతుందని సీఐ గారు తెలిపారు. గౌరవ అతిథిగా హాజరైన పిల్లల డాక్టర్ అరుణ్ గారు మాట్లాడుతూ పిల్లలు బాల్య దశనుండే తమ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని శారీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే అన్ని రంగాల్లో రాణించగలుగుతారని, తద్వారా మానసికంగా దృఢవంతులు కాగలరని వారు తెలిపారు. పిల్లలను తరచుగా ఫోన్ల నుండి దూరం చేయాలని లేనియెడల మానసిక వ్యాధులు కలుగుతాయని వారు తెలిపారు. ఫోన్లకు బదులు శారీరక ఆరోగ్యాన్ని పెంచే వాటికి ప్రాధాన్యతనివ్వాలని వారు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల్లో సృజనాత్మక శక్తులు వెలికి తీయబడడంతో పాటు, నాయకత్వ లక్షణాలు పెంపొందించబడతాయని అరుణ్ గారు తెలిపారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ఆర్జెడిగా అర్మాన్ షా, డిఈఓ గా కోల సహస్ర, ఎంఈఓ గా హనీ, కరస్పాండెంట్ గా దీపక్, ప్రిన్సిపాల్ గా అబ్దుల్ ముఖీత్, వైస్ ప్రిన్సిపాల్ గా అమృత, అడ్మినిస్ట్రేటివ్ ఇన్చార్జిగా కారుణ్య , డాక్టర్లుగా హాసిని, మనోజ్ఞ, యశ్వంత్, సన, మణిదీప్ లతో పాటు పి ఈ టి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా మారి బోధించిన విధానం ఎంతగానో అలరించింది. అన్ని వృత్తుల కెల్లా అధ్యాపక వృత్తి అత్యుత్తమమైనదని, అన్ని వృత్తులను తయారు చేసే శక్తి కేవలం ఉపాధ్యాయులకే సొంతమని బోధనలోని మాధుర్యాన్ని తాము ఎంతగానో ఆస్వాదించినట్లు విద్యార్థి ఉపాధ్యాయులు తెలియజేశారు. 150 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన గావించినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, వీరభద్రయ్య, హారిక, ప్రశాంత్, కుమార్, రాజు, ఇలియాస్, శివరాజ్, రఘుపతి రెడ్డి, అరుణ, సుకన్య, రవీందర్ లతోపాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ చెల్లించాలి

### జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 15**

టిఎస్ యుటిఎఫ్ నెల్లికుదురు 12 వ మండల మహాసభను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల అధ్యక్షులు రంజిత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశములో ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే విధులు నిర్వహించిన సూపర్వైజర్ లకు రు 12,000, ఎన్యూమరేటర్ లకు రు. 10,000 చొప్పున చెల్లించాల్సిన రెమ్యునరేషన్ ఏడాది దాటిన చెల్లించలేదని జిల్లా అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా ఫలితం లేదని పోరాటానికి ఉపాధ్యాయులు సిద్ధం కావాలని అన్నారు. విద్యాహక్కు చట్టం అమలకు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి మినాయింపు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఐదు డీఏ లను మంజూరు చేయాలని, 2023 జూలై నుండి పిఆర్సి అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులన్నిటిని క్లియర్ చేయాలని,317 ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలని,సర్వీస్ నిబంధనలు 11,12 ప్రకారం కామన్ సీనియారిటీ ద్వారా స్కూల్ అసిస్టెంట్ భాషలకు మరియు పిజికల్ డైరెక్టర్ పదోన్నతుల ఇవ్వాలని ,గురుకులాలన్నింటిని కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, మైనారిటీ గురుకుల టైం టేబుల్ మాదిరిగా అన్ని గురుకులాల్లో మార్చాలని, గురుకుల, కెజిబివి స్కూల్స్ లో కేర్ టేకర్ లను నియమించాలని, గురుకులాల్లో పిజిటి హిందీ పోస్ట్ మంజూరు చేయాలని , మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కిందకు తేవాలని, కేజీబీవీ టీచర్లకు మినిమం బేసిక్ పే అమలు చెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో మండల ప్రధానకార్యదర్శి జనార్ధన్,నరేందర్, భాస్కర్,యుగేందర్,రవీంద్ర,రాజన్న,దుర్గయ్య, మధు,వెంకన్న,,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలి

## తహసిల్దార్ చందా నరేష్, ఏ పీ ఎం నరేంద్ర కుమార్



**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 15**
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని రైతులు విక్రయించుకోవాలని తహసిల్దార్ చందా నరేష్, ఐకెపి ఎపిఎం పరుచూరి నరేంద్ర కుమార్ లు రైతులకు సూచించారు. శనివారం మండలంలోని కాచికల్, రామన్నగూడెం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో సాయిరాం, సమ్మక్క సారక్క, గ్రామైక్య సంఘాలు ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలన్నారు. అదేవిధంగా 17% తేమ రాగానే క్రమ పద్ధతిలో ధాన్యాన్ని కాంటాలు వేయాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలింపు చేయాలన్నారు. కాంటాల్లో మోసాలు చేసిన ఎలాంటి అవకతవకలకు పాల్పడిన సెంటర్లను రద్దు చేస్తామని హెచ్చరించారు. సెంటర్ ఇన్చార్జిలు ఎప్పటికప్పుడు వివరాలను ట్యాబ్లో పొందుపరుస్తూ ఉన్నతాధికారులకు నివేదికల అందించాలన్నారు. కొనుగోళ్లలో పైరవీలకు తావు లేదన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వం నిబంధనలు మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిపిఓ వెంకటరమణ, సీసీలు ఓరుగంటి సోమయ్య, బొడ్డు పుల్లయ్య, వెంకన్న నాయక్, సి ఎ అశోక్, బండి మంజుల, మాజీ సర్పంచ్ గుగులోతు శ్రీనివాస్, కారోబార్ నాళం వెంకన్న, కాంగ్రెస్ మండల నాయకులు ఇట్టే దేవేందర్ రెడ్డి, ఆశి రెడ్డి, గుగులోతు ప్రకాష్, ఆనపురం వెంకన్న, యాకూబ్, మద్దెల యాదగిరి గౌడ్ , గణపురం ఉప్పలయ్య, వెంకన్న, సారం పెల్లి యాకుబ్ రెడ్డి, మహిళా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు గద్దం రాధిక, పాలకుర్తి అరుణ, కోశాధికారి ఇడపాక వెంకటమ్మ, గాండ్ల విజయ, మల్యాల మంజుల రైతులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వినోబా భావే వర్ధంతి సందర్బంగా ఆయన ఆశయాలను స్మరించుకుందాం..



**బయ్యారం,తోవ్వ,నవంబర్ 15.**
వినోబా భావే వర్ధంతి సందర్బంగా సామజిక కార్యకర్త పులి మల్లయ్య శనివారం ఆయనను సేవలను స్మరించుకుందామన్నారు.భూధన్ ఉద్యమం కోసం చేసిన కృషి ఫలితంగా రామన్ మెగసెసే అవార్డును అందుకున్న మొదటి వ్యక్తి అన్నారు.ఆచార్య వినోబా భావే తన జీవితాంతం పేదలు,అణగారిన వర్గాలకు సేవ చేయడానికి,ప్రజలకు గొంతుక ఇవ్వడానికి అంకితం చేశారన్నారు.మహాత్మా గాంధీ అహింస,సమానత్వం యొక్క సిద్ధాంతాలను అయన సమర్థించారన్నారు. భూదాన ఉద్యమం(భూమి బహుమతి) కు ప్రసిద్ధి చెందిన వినోబా బావే 1983 లో మరణానంతరం ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించిందని ఈ సందర్బంగా పులి మల్లయ్య గుర్తు చేసుకున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద.



**నల్లబెల్లి, నవంబర్ 15, తొవ్వ న్యూస్:**
నల్లబెల్లి మండలం గోవిందాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో, రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యాన్ని తొందరగా తూకం వేసి రైస్ మిల్లులకు పంపాలన్నారు. రైతులు తమ ధాన్యంపై టార్పాలిన్స్ కవర్స్ కప్పే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ట్యాబ్ లో రైతుల వివరాలు నమోదు చేసి వారి అకౌంట్లో తొందరగా డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు.తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేస్తూ మిల్లులకు తరలించాలని తూకం విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. క్రమపద్ధతిలో తూకం వేస్తూ మిల్లులకు తరలించాలని రైతులు నియమాల ప్రకారం.. తేమ శాతం వచ్చేలా చూడాలని సూచించారు. ధాన్యాన్ని ప్యాడి క్లీనర్లలో శుభ్రం చేయాలన్నారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఎఓ అనురాధ, డిఎం సివిల్ సప్లైస్ సంధ్యారాణి, డి ఎస్ ఓ కిష్టయ్య, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ కు బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలి

## జాతీయమాల మహానాడు జిల్లా ఇన్చార్జ్ చిట్టి మల్ల సమ్మయ్య



**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 15**
భారత పార్లమెంట్ కు రాజ్యాంగ రూపకర్త, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని జాతీయ మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జ్ చిట్టి మల్ల సమ్మయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రావిరాల గ్రామంలో జాతీయమాల మహానాడు ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో ఈనెల 26న నిర్వహించబోయే రాజ్యాంగ హక్కుల సాధన సభ,ను పురస్కరించుకొని హలో మాల చలో ఢిల్లీ కరపత్రాన్ని జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాల, మహర్ కులాల అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని, శాస్త్రీయబద్ధంగా లేని ఎస్సీ వర్గీకరణ జీవో 99 ,29 లను రద్దు పరచి పునః సమీక్షించాలని ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో రాజ్యాంగ అమలు దినం నవంబర్ 26న జరుప తలపెట్టిన రాజ్యాంగ హక్కుల సాధన సభను మాలలు విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రావిరాల గ్రామ అధ్యక్షుడు ఆరే ఐలయ్య నాయకులు ఆరే రమేష్, దాసరి యాకయ్య, జెగటి ఐలయ్య ,మెరుగు వెంకన్న, పబ్బ సూర్య ప్రకాష్, మండలి సతీష్ ,మండలి హరీష్ మండలి ఉపేంద్ర, మండలి సుజాత, ఉమ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుంది

## ఆరుట్ల గ్రామంలో మెగావాటర్ షెడ్ వారి ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు పంపిణీ

## మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి



తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 15
రైతులకుకాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అదుకంటుందని మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి అన్నారు .
మంచాల మండలం ఆరుట్ల గ్రామం లో మెగా వాటర్ షెడ్ వారి ఆధ్వ ర్యంలోసబ్సిడీ ద్వారా రైతులకుమం జూరైన కల్టివేటర్ పడాలు స్పెయర్ కట్టర్స్ వివిధ వ్యవసాయ పనిముట్లను శనివారం మంచా ల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి పంపిణి చేశారు ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రైతుల కోసం సబ్సిడీతో రైతులకు వ్యవసాయానికి పనికి వచ్చే ఏ పని ముట్టైనా మెగావా టర్ షెడ్ శా ఖ ద్వారా మంజూరు చేస్తుంది అన్నారు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా రుణమాఫీ రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర సన్న వడ్లకు క్వింటాలకు 500 రూపాయలబోనస్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతుని రారాజు చేయడమేకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని అన్నారు ఈ సందర్భంగా మెగా వాటర్ షెడ్ శాఖ అధికారి మహేష్ మాట్లాడు తూ రైతులు ఏ పరికరం కావాలన్నా 25 శాతం బ్యాంకులో డిడి కట్టాలి ప్రభుత్వం75శాతం సబ్సిడీ ఇస్తుంది అన్నారు ప్రతి కుటుంబానికి 45 వేల రూపాయల వరకు సబ్సిడీ లి మిట్ ఉంటుంది అన్నారు రైతులకు ఎలాం టి పని ముట్లు కావాలన్నా రైతువేదికలో దరఖాస్తులు చేసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడుకావలి బుగ్గ రాములు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు రావుల భాష వాటర్ షెడ్ కమిటీ సభ్యు లు గుడ్డి మల్ల చంద్రయ్య ముదిరాజ్ ఎండి సలాం ఇందిరమ్మ కమిటీ స భ్యుడు చెరుకు నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి రాజు గౌడ్ మాధగోని జంగయ్య గౌడ్ కావ లి రమేష్ ముదిరాజ్ మెగావత్ లక్ష్మ ణ్ నాయక్ వస్పరి కు మార్ ఎండి అష్రఫ్ ఎండి జాఫర్ ప్ర జాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ ఆకారపు కృష్ణ ప్రజాగళం దామెర భూపాల్ అశోక్ గుప్తా రైతులు చిందం బుచ్చయ్య నూకం బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# నూతన సీసీ రోడ్ల కు భూమి పూజ చేసినా ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్



**తొవ్వ ,ప్రతినిధి , నవంబర్ 18:**
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్టీసీ కాలనీలో %ూణఖీ% నిధులతో మంజూరైన సుమారు 5లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ భూమి పూజ చేశారు పట్టణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ,పార్టీలకు అతీతంగా అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు, ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమలక్షమని ఎమ్మెల్యే అన్నారు, నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు,వార్డుల సమస్యలు తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించిన గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్



**తొవ్వ ,ప్రతినిధి , నవంబర్12:**
గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని శనివారం %గ్గాణూ% ఈదుల పూసపల్లి ట్రైనింగ్ సెంటర్ ను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ దేశిరామ్ నాయక్ సందర్శించారు అక్కడ జరుగుతున్న శిక్షణపై వివరాలను ఉపాధ్యాయులకు , రిసోర్స్ పర్సన్ లకు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలో మొత్తం నాలుగు సెంటర్లలో ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ అంశం పైన ఐదు రోజులు శిక్షణ అందిస్తున్నట్లు తెలియజేశారు. కమిషనర్ డ్రైవర్ వారి ద్వారా అందిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులు అందరూ సమయపాలన పాటించి శిక్షణలు వినియోగించుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది.

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన
జిల్లా బ్యూరో చీఫ్‌లు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
9398236146,7075529993

# పిల్లల ఉన్నత లక్ష్యాలు చేరుకొనేలా కృషి చేయాలి :

## జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్ప




**తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 14:**
జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 14 రోజును పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ లేనినా వత్సల్ టోప్పో హాజరై మాట్లాడుతూ, ఈనాటిబాలలే రేపటి పౌరులు అని వారు దేశానికి చాల కీలకం అని పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని వారికి పోషకాహారం అందించాల్సిన భాద్యత సంబంధిత అధికారులదే అన్నారు . పిల్లలు ఎక్కువ మొబైల్ కు, టెలివిజన్ కు అలవాటు పడొద్దని అవి వారి ఎదుగుదలకు అడ్డుపడుతాయన్నారు. ఉన్నత శిఖరాలు అందుకోనేలా ప్రతి ఒక్కరు వారి జీవితలక్ష్యాలను పెట్టుకోవాలన్నారు . అనంతరం పిల్లలు వారి ప్రతిభా పాటవాలను నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు . బాలల సంరక్షణ కోసము ప్రతి ఒక్కరు బాగా పనిచేస్తున్నారని అడిషనల్ కలెక్టర్ అభినదించారు . అనంతరం పిల్లలతో కేకు కట్ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షతెలియజేశారు . . ఈ కార్యక్రమము లో, మహిళా, శిశు సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమాధికారి సబిత , CWC చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి , CWC మెంబర్స్ డాక్టర్ ఆశోక్ , డాక్టర్ శ్రీ డేవిడ్ , CDPO శిరీష BRB కోర్డినేటార్ యస్. రాజ్యలక్ష్మి , DCPO పి. కమలాకర్ , PO లు బి. వీరన్న , శ్రీబి నరేష్ , CHILU కోర్డినేటర్ శ్రీ కే వెంకటేష్ , జిల్లా బాలల పరిరక్షణ విభాగం.. చైల్డ్ హెల్ప్ లైన్, సఖి NGO, wsY NGO విమెన్ హబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీ ఉపాధ్యాయినులను ప్రభుత్వం ఆదుకోవాలి

## టిఎస్ యూటీఫ్

తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 15:
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కస్తూరిబా గాంధీ విద్యాలయం నేరడ ఉపాధ్యాయినులకు ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలని టిఎస్ యూటీఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ మురళీకృష్ణ, ఎస్కె యాకూబ్ లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు శనివారం వారు మాట్లాడుతూ కేజీబీవీ, సర్వశిక్షఅభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులను రెగ్యులర్ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు వారి ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని అన్నారు. చాలి చాలని వేతనాలతో వారు బతుకు ఈడుస్తున్నారని కనీసం వారికీ మెడికల్ రీ ఇంబర్స్మెంట్, హెల్త్ కార్డ్స్ లేవని ఈ ప్రమాదంతో వారి కుటుంబాలు బజారున పడాల్సి వచ్చిందని అన్నారు. ప్రమాదానికి గురైన వారిలో సీఎచ్ రాధ పీజీ సిఆర్టీ తెలుగు గారికి రెండు కాళ్ళు, షోల్డర్ విరిగాయని, బి కళావతి పీజీ సీఆర్టీ బయోసైన్స్ గారికి బ్రెయిన్ లో బ్లడ్ బ్లీడింగ్ అయి క్లాట్ అయిందని ఎడమ చేయి విరిగిందని వీరిద్దరూ ఖమ్మంలో ప్రయివేట్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రమాదానికి గురైన వారికీ మెరుగైన వైద్యం అందించి వారి కుటుంబాలని ఆదుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కేజీబీవీ, ఎస్–ఎస్ఏ ఉద్యోగ, ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

# ఘనంగా ధర్తీ ఆబ భగవాన్ బిర్సముండ 150 జయంతి వేడుకలు



**తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 14:**
గిరిజన సంక్షేమ శాఖ మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోనీ బాలికల ఆశ్రమ పాఠశాలలో వివిధ సంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశిరాం నాయక్ ముఖ్య అతిధులుగా పాల్గొని గిరిజన సంఘాల నాయకులతో కలిసి భగవాన్ బీర్సా ముండా చిత్రాభిపటానికి పూలమాలలు వేసి,,నివాళి అర్పించారు . ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొనీ వివిధ సంస్కృతి కార్యక్రమాలతో అలరించడం జరిగింది. అలాగే వారోత్సవాల్లో భాగంగా ఆయా పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీలకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు డాక్టర్ చింతా రమేష్, వట్టం ఉపేందర్, అయిలబోయిన వీరయ్య, బోడ లక్ష్మణ్ నాయక్ లు ముఖ్యులుగా ATDO కొత్తగూడ భాస్కర్ ATDO మహబూబాబాద్ ఉపేందర్, ACMO PMRC, డి. రాములు , Dy DEO సారయ్య GCDO విజయ SO కొమ్మలు , DRP శ్రీకాంత్ మరియు గిరిజన ఉపాధ్యాయ సంఘాల నాయకులు వాసం నాగేశ్వరరావు, పెనక ప్రభాకర్, వివిధ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాసరావు, వాసం సారంగాపాణి , పుల్సం శ్రీనివాస్, ఆదిలక్ష్మి, సక్రు, కోటేశ్వరీ , బాబు, కిషన్ తదితరులు పాల్గొన్నారు. .

# గీతా కార్మికుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

## మానుకోట లో KGKS (కల్లు గీతా కార్మిక సంగం) మహాసభ

**- రాష్ట అధ్యక్షులు రమణ, బెల్లంకొడ**

**గౌరవ అతిధులు గా గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ , Dr రాంపెల్లి విజయ్ గౌడ్(గ్యాస్ట్రో)**

కార్మికుల వేదనకు వేదికగా కల్లుగీత మహాసభ గీతకార్మికుల న్యాయహక్కుల కోసం గొంతెత్తిన నేతలు

హామీలు నెరవేర్చాలంటూ ప్రభుత్వంపై గీతకార్మికుల హెచ్చరిక

3వ మహాసభలో వెల్లువెత్తిన గీతకార్మికుల సమస్యలు ,

పెండింగ్ ఎక్స్గ్రేషియాపై తీవ్ర ఆక్షేపణలు

కల్లుగీత కార్మికుల కష్టాలపై ప్రభుత్వానికి మేల్కొలుపు

.మానుకోటలో ప్రతిధ్వనించిన గీతకార్మికుల ఆవేదన ,

వాగ్దానాలు వాయిదాలేనా? ప్రభుత్వాన్ని ప్రశ్నించిన నేతలు.





**తొవ్వ ,మహబూబాబాద్ . నవంబర్ 09:**
ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ, కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా మూడవ మహాసభ పట్టణంలోని కిరాణా వర్తక సంఘం ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిలుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎంవి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు , ఈ సమావేశానికి గౌరవ అతిధులుగా లు గా గోపా డివిజన్ అధ్యక్షులు ప్రముఖ గ్యాస్ట్రిక్ వైద్య నిపుణులు రాంపెల్లి విజయ్ గౌడ్ చిలువేరు సమ్మయ్య గౌడ్, గోపా సంఘం రాష్ట్ర నాయకులు బిక్కి వెంకటేశ్వర్లు, ముత్యం వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు కల్లుగీత కార్మికుల పరిస్థితులు ఆర్థికంగా దిగజారిపోతున్నాయని బెల్టు బ్రాంది షాపులు లిక్కర్ మాఫియా వల్ల కల్లు అమ్మకాలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు..రాష్ట్రంలో అతి ప్రమాదకరమైన కల్లు గీత వృత్తిని చేస్తూ తాటి చెట్ల మీదకెళ్ళిపడి గాయాలు పాలైన మరణించిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియో డబ్బులు సుమారు 13 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని ఇవి గత నాలుగు సంవత్సరాలుగా రావడం లేదు ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన నయా పైసా కూడా కేటాయించకపోవడం గీతకార్మికుల పట్ల నిర్రక్షానికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఎక్స్గ్రేషియో 5 లక్షల నుంచి 10 లక్షల పెంచుతామని అన్నారు అలాగేఅలాగే పెన్షన్ 4000 కు పెంచుతామని కల్లుగీత వృత్తి ఆధునికరణకు చర్యలు చేపడతామని బెల్ట్ షాపులు నివారిస్తాము అన్నారు.బ్రాందీ షాపుల టెండర్లలో 25% గౌడు లకు రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించారు.కానీ మొన్న జరిగిన టెండర్లలో పాత పద్ధతినే 15% ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. షాపులో టెండర్లు వ్యక్తులకు రిజర్వేషన్ ఇవ్వడం ద్వారా గ్రామీణ కల్లు గీత కార్మికులకు ఏమి ఉపయోగం లేదని అందుకోసం సొసైటీలకు రిజర్వేషన్




కల్పిస్తే ఉపయోగకరంగా ఉండేదని ప్రభుత్వానికి చెప్పినప్పటికిని పట్టించుకోలేదని విమర్శించారు..రాష్ట్రంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయినప్పటికిని పరిష్కారం దిశగా ఏమాత్రం ఆలోచించటలేదని అందుకోసం కల్లుగీత కార్మికుల సత్తా చూపించడం కోసం పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేటలో ఈనెల 28,29,30 తేదీలలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని 28వ తేదీన వేలాదిమంది గీత కార్మికులతో గీతన్న శంఖారావం నిర్వహించబోతున్నామని దీనికి జనగామ జిల్లాలోని ప్రతి గ్రామం నుండి కల్లుగీత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు..ఈకార్యక్రమంలో సీనియర్ జిల్లా రైతు నాయకులు గుణగంటి రాజన్న, మోడెం వెంకటేశ్వర్లు, గుణగంటి